చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




# ఆదివాసీలకు అవకాశాలతో
# అద్భుతాలు సృష్టించగలరు

- ఐదు అంశాలతో సమగ్రాభివృద్ధికి ప్రణాళిక
- గిరిజనుల ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పిస్తాం
- వారి కోసం రూ.4764 కోట్లు కేటాయించాం
- మన సంకల్పమే మనకు ఆత్మవిశ్వాసం
- ప్రతి పౌరుడికీ ఒక ఒక సంకల్పం ఉండాలి
- దేశ నిర్మాణంలో వారి భాగస్వామ్యమే కీలకం
- సమాజ హితులే గొప్ప దేశ భక్తులు
- స్వర్ణాంధ్ర కోసం మనమంతా కలిసి పనిచేద్దాం
- అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో సీఎం చంద్రబాబు

2



అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు చేయగల సామర్థ్యం ఆదివాసీ లకు ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. విజయ వాడలో ఆదివారం అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని సందేశమిచ్చారు. ఓ సామాన్య ఆదివాసీ మహిళ ద్రౌపదీ ముర్ము రాష్ట్రపతిగా అత్యున్నత స్థానానికి అధిరోహిం చారు..మన సంకల్పమే మనలో ఆత్మవిశ్వాసం కల్పించి అందలాలు ఎక్కిస్తుంది.. అబ్దుల్ కలాం, ఎన్టీఆర్, ప్రధాని మోదీ ప్రతిఒక్కరూ సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వారే. సంకల్పం ఒక్కటే మార్పు తెస్తుందని గుర్తించాలి. దేశానికి, రాష్ట్రానికి విజన్ ఉన్నట్టే ప్రతీ పౌరుడికి ఓ విజన్ ఉండాలి. స్వర్ణాంధ్ర కోసం మనమంతా కలిసి పనిచేద్దాం. రాష్ట్రంలోని 27.39 లక్షల మంది గిరిజనుల సమ గ్రాభివృద్ధికి రూ.4764 కోట్లు కేటాయించాం. ఐదు అంశాల ద్వారా ఆదివాసీల సమగ్రాభివృద్ధికి కార్యాచరణ రూపొందించామని వివరించారు.

## నేడు ఏలూరు జిల్లాలో
## సీఎం పర్యటన

- రైతులతో ముఖాముఖి కార్యక్రమం
- ప్రజావేదిక సభ, క్యాడర్‌తో సమావేశం



అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఏలూరు జిల్లా కలిదిండి మండలంలో పర్యటించనున్నారు. ఈసందర్భంగా రైతులతో ముఖా ముఖితో పాటు ప్రజా వేదిక, క్యాడర్ సమావేశాల్లో పాల్గొంటారు. ఇందుకు సంబంధిం చిన అధికారిక పర్యటన షెడ్యూల్ ఖరారైంది. సోమవారం ఉదయం 10.30గంటలకు క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరి 10.45 గంటలకు కలిదిండి చేరు కుంటారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, టీడీపీ శ్రేణులు ఘనస్వాగతం పలకను న్నారు. 11.00 గంటలకు స్థానిక తహసీ ల్దార్ కార్యాలయంలో రైతులతో సమావేశమవుతారు. వారి సమ స్యలను అడిగి తెలుసుకుని పరిష్కారాల దిశగా చర్యలు చేపడ తారు. అనంతరం వారికి పట్టాదారు పాసుపుస్తకాలను అందజే స్తారు. 11.55 గంటలకు ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగి స్తారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించనున్నారు. అనంతరం 02.50 గంటలకు కైకలూరు నియోజకవర్గ టీడీపీ శ్రేణులతో సమీక్షలో పాల్గొని వారికి దిశానిర్దేశం చేయనున్నారు. సాయంత్రం 4:35 గంటలకు కలిదిండి ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌కు చేరుకుంటారు. అనంతరం 4:40 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి 4:55 గంటలకు ఉండవల్లి క్యాంప్ కార్యాలయానికి చేరుకోనున్నారు.

## పట్టిసీమ నీటితో
## కృష్ణా డెల్టా కళకళ

- సాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు
- 7,158 క్యూసెక్కులు విడుదల చేస్తున్నాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ప్రకాశం బ్యారేజ్ వద్ద నీటి పరిశీలన

4



ఎల్‌నినో కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో పట్టిసీమ నీరు పంటలకు జీవం పోస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలి పారు. ప్రకాశం బ్యారేజ్‌లో పట్టిసీమ ద్వారా కృష్ణమ్మకు వస్తున్న గోదావరి నీటిని తిలకించారు. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా సమృద్ధి గా గోదావరి జలాలు వస్తున్న నేపథ్యంలో ప్రకాశం బ్యారేజి దిగువన వివిధ కాలువల ద్వారా డెల్టాలోని పంటలకు, గుంటూరు ఛానల్‌కు నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. సమర్థ నీటి నిర్వహణ ద్వారా ఎల్‌నినో పరిస్థితుల్లో సాగునీటి ఇబ్బందులు అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## 22ఏ పీడ నుంచి విముక్తి

- 2,879 ఎకరాలు జాబితా నుంచి తొలగింపు
- కైకలూరు నియోజకవర్గ రైతుల్లో ఆనందం
- సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు కైకలూరు నియోజకవర్గంలోని కలిదిండి, ముదినేపల్లి, మండవల్లి మండలాలకు చెందిన 1,090 మంది రైతులకు చెందిన 2,879 ఎకరాలను 22 ఏ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ ఏపీ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తమ చిరకాల కల నెరవేరడంతో ఆనందం వ్యక్తం చేసిన రైతులు ఆదివారం వారు సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కైకలూరు ఎమ్మెల్యేతో పెద్దఎత్తున రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మెడికో ప్రియాంక మృతిపై
## సీఎం చంద్రబాబు తీవ్ర ఆవేదన

- బాధిత కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం
- అన్నివిధాలా వారికి అండగా ఉంటామని భరోసా
- నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూడాలని ఆదేశం

4



# ఆదివాసీలకు అవకాశాలతో అద్భుతాలు

- ఐదు అంశాలతో సమగ్రాభివృద్ధికి ప్రణాళిక
- గిరిజనుల ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పిస్తాం
- వారి కోసం రూ.4764 కోట్లు కేటాయించాం
- మన సంకల్పమే మనకు ఆత్మవిశ్వాసం
- ప్రతి పౌరుడికీ ఒక ఒక సంకల్పం ఉండాలి
- దేశ నిర్మాణంలో వారి భాగస్వామ్యమే కీలకం
- సమాజ హితులే గొప్ప దేశ భక్తులు
- స్వర్ణాంధ్ర కోసం మనమంతా కలిసి పనిచేద్దాం
- పనిచేసే ప్రతి వ్యక్తీ సమాజానికి ఓ మంచి ఆస్తి
- అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో సీఎం చంద్రబాబు



అమరావతి(చైతన్యరథం): దేశానికి, రాష్ట్రానికి విజన్ ఉన్నట్టే ప్రతీ పౌరుడికి ఓ విజన్ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. దేశం, రాష్ట్రం, గ్రామం, కుటుంబం అభివృద్ధి కోసం అంతా సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు. 2047 స్వర్ణాంధ్ర కోసం తాను సంకల్పం తీసుకున్నానని వివరించారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయ వాడలోని అంబేద్కర్ కళావేదికలో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. గిరిజన సంప్రదాయ నృత్యం థింసా, డప్పు, వివిధ వాయిద్యాలతో గిరిజన మహిళలు, మంత్రి సంధ్యారాణి, ఇతర ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. థింసా నృత్యం చేస్తున్న మహిళలతో ఆయన కూడా అడుగులు వేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధిస్తూ సంస్కృతీ సంప్రదా యా లను కాపాడుకుంటూ గిరిజనులు జీవనం సాగిస్తున్నారు. అవకా శాలు కల్పిస్తే అద్భుతాలు చేయగల సామర్థ్యం ఆదివాసీలకు ఉంది. ఓ సామాన్య ఆదివాసీ మహిళ ద్రౌపదీ ముర్ము ఒడిశాలో మంత్రిగా, గవర్నర్‌గా పనిచేసి నేడు రాష్ట్రపతిగా అత్యున్నత స్థానం లో ఉన్నారని వివరించారు.

## ప్రతిఒక్కరూ ఒక సంకల్పం తీసుకోవాలి

మన సంకల్పమే మనకు ఆత్మవిశ్వాసం కల్పించి అందలాలు ఎక్కిస్తుంది. అబ్దుల్ కలాం, ఎన్టీఆర్, ప్రధాని మోదీ ఇలా ప్రతి ఒక్కరూ సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వారే. సంకల్పం ఒక్కటే మార్పు తెస్తుందని అంతా గుర్తించాలి. దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేలా అంతా సంకల్పం తీసుకోవాలి. నేను, నా దేశం, నా రాష్ట్రం, నా ఊరు, నా కుటుంబం అనే భావనతో సంక ల్పం చేస్తేనే అభివృద్ధి సాధించగలం. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సమాజానికి, దేశానికి నేను ఏమివ్వాలనే లక్ష్యం తో పనిచేద్దాం. గిరిజన రైతులు తన పంటను మెరుగ్గా పండించి దేశం కోసం కృషిచేశారు. స్వయం ఉపాధితో సంపాదిస్తున్న మహిళ దేశం కోసం పనిచేసినట్లే. ఓ విద్యార్థి, ఓ ఉద్యోగి, ఓ వ్యాపారి, ఓ కూలి ఇలా ఎవరైనా నిష్ఠతో అత్యుత్తమ సామర్థ్యంతో పనిచేస్తే దేశ కోసం పనిచేసినట్లే. సమాజానికి ఏమిచ్చాం, దేశా నికి ఏం చేశాం అన్నదే లక్ష్యంగా పనిచేయాలి. ఒకరు ప్రకృతి కోసం, మరొకరు పర్యావరణం కోసం, ఇంకొకరు నీటి సంరక్షణ కోసం పనిచేయాలి. రాష్ట్రానికి, దేశానికి విజన్ ఉన్నట్టే వ్యక్తిగతం గానూ ప్రతిఒక్కరికీ ఓ విజన్ ఉండాలి. వికసిత్ భారత్ విజన్‌ను ప్రధాని మోదీ చేస్తే.. నేను 2047 స్వర్ణాంధ్ర విజన్ రూపకల్పన చేశాను. జాతీయ జెండా స్ఫూర్తితో కలసికట్టుగా ముందుకు అడు గేద్దాం. వ్యక్తిగతంగా విజయం సాధించటమూ నేషన్ బిల్డింగ్‌లో భాగమే. పనిచేసే ప్రతి వ్యక్తీ సమాజానికి ఆస్తి. సమాజం కోసం పనిచేయటమే గొప్ప దేశభక్తి, అందరి గెలుపే దేశం గెలుపు అని స్పష్టం చేశారు.

## అరకు కాఫీని గ్లోబల్ బ్రాండ్‌గా మారుస్తాం

భోగాపురంలోని అంతర్జాతీయ విమానాశ్రయానికి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాం. విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిరిజన బిడ్డలు థింసా నృత్యం ఇప్పుడు గిన్నిస్ బుక్ రికార్డు సాధించింది. ఈ రికార్డు సాధించి మన సంస్కృతీ సంప్రదాయాన్ని ప్రపంచానికి చాటి చెప్పారు. పోడు వ్యవసాయం కాదు ఆర్గానిక్ వ్యవసాయంతో గిరిజనులు విలువైన పంటలను ఉత్పత్తి చేస్తున్నారు. రాష్ట్రంలోని 27.39 లక్షల మంది గిరిజనుల సమగ్రాభివృద్ధికి రూ.4764 కోట్లను కేటా యించాం. ఐటీడీఏలతో గిరిజన అభివృద్ధి కోసం జీవన ప్రమాణాలు పెంచడానికి ప్రత్యేకంగా దృష్టి సారించాం. మౌలిక వసతుల కల్పన, ఉపాధి, ఉద్యోగాలు, నైపుణ్య కల్పనపై ప్రత్యేకం గా శ్రద్ధ పెట్టాం. 2336 గిరిజన ఆవాసాలకు మిషన్ మోడ్‌లో రోడ్డు కనెక్టివిటీ కల్పిస్తున్నాం. 2027 నాటికి ప్రతీ గిరిజన కుటుంబానికీ సురక్షితమైన తాగునీరు, ఆవాసం కల్పిస్తాం, సోలార్ రూఫ్‌టాప్ కూడా ఏర్పాటు చేస్తాం. అడవి తల్లి బాట పేరుతో వెయ్యి కోట్లతో 905 కిలోమీటర్ల రోడ్లు వేశాం. డోలీ మోతలు లేకుండా ఫీడర్ అంబులెన్సులు, 108,104 మొబైల్ మెడికల్ యూనిట్లు ఏర్పాటు చేశాం. అలాగే డిజిటల్ కనెక్టివిటీ కోసం సెల్ టవర్లు ఏర్పాటు చేస్తున్నాం. 25 ఏళ్ల క్రితమే అరకు కాఫీకి నాంది పలికాం, ఇప్పు డు ప్రపంచ బ్రాండ్‌గా అరకు కాఫీ ఎదిగింది. మరో లక్ష ఎకరాల్లో కాఫీ సాగు చేసేలా ప్రోత్సహిస్తున్నాం. కాఫీ, మిరియాలు, పసుపు లాంటి వాణిజ్య పంటలకు బ్రాండ్‌గా ఏజెన్సీ ప్రాంతం మారాలి. ప్రధాని మోదీ కూడా ఆస్ట్రేలియా ప్రధానికి అరకు కాఫీనే బహు మతిగా ఇచ్చి ప్రమోట్ చేస్తున్నారు. రాష్ట్రానికి వచ్చిన ప్రతీ అతిథికి అరకు కాఫీని బహుమతిగా ఇస్తూ ప్రోత్సాహం కల్పిస్తున్నాం. పార్లమెంటులోనూ అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేయించాం. బెస్ట్ గ్లోబల్ బ్రాండ్‌గా దీనిని మారుస్తాం. గిరిజన ప్రాంతాల్లోని అటవీ ఉత్పత్తులకు విలువ జోడించటం ద్వారా మంచి మార్కెటింగ్ కల్పి స్తాం. సీతంపేట పసుపు, రంపచోడవరం రబ్బర్, పార్వతీపురం పైనా పిల్, తేనె, తాటి బెల్లం ఇలా ఉత్పత్తి నుంచి ప్రాసెసింగ్, బ్రాండింగ్ వరకూ ప్రభుత్వం అండగా ఉంటుందని వివరించారు.

## ఆదివాసీల సమగ్రాభివృద్ధికి కార్యాచరణ

రహదారులు, సురక్షితమైన తాగునీరు లాంటి మౌలికవసతులు, విద్య, వైద్యంవైద్యం, ఆదాయ వనరుల పెంపు, నైపుణ్య శిక్షణ లాంటి ఐదు అంశాల్లో ఆదివాసీల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తు న్నాం. ఒక్క ఆదివాసీల కోసమే మూడు ప్రత్యేక జిల్లాలు ఏర్పాటు చేసి వారికి ప్రాధాన్యత కల్పించాం. ఎటు చూసినా పచ్చదనం కలిగిన ఈ ప్రాంతాల్లో పర్యాటకాన్ని కూడా గణనీయంగా ప్రోత్స హిస్తాం. నేడు చేసుకున్న 19 ఎంవోయూల ద్వారా 60 వేల మందికి లబ్ది కలుగుతుంది. గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా 1.5 లక్షల మందికి నైపుణ్య శిక్షణ అంది స్తాం. ఐఐటీ, నీట్ లాంటి పోటీ పరీక్షలకు కూడా వారిని సిద్ధం చేసి అందరితో పోటీ పడేలా ప్రోత్సహిస్తాం. జీవో 3 ద్వారా గిరిజ న ప్రాంతాల్లో స్థానికులకే ఉద్యోగాలు దక్కేలా చేశాం. గత పాలకు ల నిర్లక్ష్యం కారణంగా ఈ జీవోను కొట్టివేశారు. ప్రత్యామ్నాయం గురించి ఆలోచన చేస్తున్నాం. ఆదివాసీల హక్కులు కాపాడేం దుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. నాణ్యమైన వైద్య సేవలు అందేలా రూ.250కోట్లతో పార్వతీపురం, సీతంపేట, రంపచోడవరం, చింతూరు, కేఆర్ పురం, శ్రీశైలం లాంటి ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు.

## స్వర్ణాంధ్ర కోసం కలిసి పనిచేద్దాం

2047 నాటికి స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన కోసం మనం అంతా పనిచేయాలి. ఆర్థిక అసమానతలు తగ్గి అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందేలా ప్రణాళికలు చేశాం. సూపర్ సిక్స్‌తో పాటు వివిధ ప్రభుత్వశాఖల ద్వారా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. పీ4తో పాటు వివిధ కార్యక్రమాల ద్వారా పేదలను ఆదు కునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రభుత్వం అందిస్తున్న పౌరసేవలు ఎలా అందుతున్నా యో తెలుసుకునేందుకు ప్రజల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నాం. ప్రజల జీవితాలను మార్చి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పిస్తే తన లక్ష్యం నెరవేరినట్లే. దేశం, రాష్ట్ర అభివృద్ధిలో ప్రతీ పౌరుడూ భాగస్వామి కావాలి. విద్యార్థులకు ఇది అలవాటు చేసేలా ఓ మొక్కను నాటి సంరక్షించేలా గ్రీన్ పాస్‌పోర్టు కార్యక్రమం తెచ్చాం. మన పర్యా వరణం కోసం మొక్కలు నాటటంతోపాటు వాటిని సంరక్షించటం కూడా మన బాధ్యత. 80 స్వతంత్ర దినోత్సవం లోగా ప్రతి పౌరుడూ ఓ సంకల్పం తీసుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నా. వచ్చే 21 ఏళ్లలో దేశం, రాష్ట్రం అభివృద్ధికి చిరునామాగా మారాలని ఆకాంక్షించారు. అనంతరం అంబేద్కర్ కళావేదిక వద్ద ఏర్పాటు చేసిన గిరిజన ఉత్పత్తుల స్టాళ్లను సీఎం పరిశీలించారు. పాడేరు, రంపచోడవరం, నల్లమల, అరకు, చింతపల్లి, పార్వతీపురం మన్యం తదితర ప్రాంతాల నుంచి ఉత్పత్తులు తయారు చేసి ప్రద ర్శించిన గిరిజన మహిళలను అభినందించారు. గిరిజన ప్రాంతా ల్లో తయారు చేస్తున్న ఉత్పత్తులకు బ్రాండ్ రూపొందించి మార్కె టింగ్ చేయాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం వివిధ ప్రైవేటు సంస్థలతో సీఎం సమక్షంలో గిరిజన సంక్షేమశాఖ, ఐటీడీఏలు ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.







చైతన్యరథం

# డప్పు కొడుతూ.. థింసా నృత్యంతో...





- గిరిజనుల మోముల్లో చంద్రన్న వెలుగులు
- విజయవాడలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం
- సీఎంకు ఘనస్వాగతం పలికిన గిరిజనులు


విజయవాడ(చైతన్యరథం): అంబేద్కర్ కళావేదికలో ఆదివారం జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబుకు గిరిజనులు సంప్రదాయ, లంబాడా నృత్యాలతో ఘనస్వాగతం పలికారు. డప్పు చేతపట్టి సీఎం వారిని ఉత్సాహ పరిచారు. అనంతరం సంప్రదాయ కొమ్ము తలపాగాను గిరిజ నులు చంద్రబాబుకు అలంకరించారు. అనంతరం గిరిజన మహిళలతో కలిసి థింసా నృత్యం ఆడారు. ఆ తర్వాత గిరిజనులు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. నల్లమలలో ఉత్పత్తి అవుతున్న నన్నారీ గిరిజన ఉత్పత్తులు, చేతితో తయారుచేసిన వస్తువులను పరిశీలించారు. పాడేరు, రంపచోడవరం, అరకు, చింతపల్లి, పార్వతీపురం తదితర ప్రాంతాల నుంచి గిరిజన మహి ళలు ఉత్పత్తులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి, ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్, నిమ్మక జయకృష్ణ, ఎంపీ శివనాథ్, గిరిజన సంఘ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.





























# పట్టిసీమ నీటితో కృష్ణా డెల్టా కళకళ

- సాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు
- 7,158 క్యూసెక్కులు విడుదల చేస్తున్నాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ప్రకాశం బ్యారేజ్ వద్ద నీటి పరిశీలన

అమరావతి(చైతన్యరథం): ప్రకాశం బ్యారేజ్‌లో గోదారమ్మ నీటి పరవళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. పట్టిసీమ ద్వారా కృష్ణమ్మకు వస్తున్న గోదావరి నీటిని తిలకించారు.విజయవాడలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొని తిరిగి నివాసానికి వెళుతున్న సమయంలో కొద్దిసేపు తన వాహన కాన్వాయ్ నిలిపి గోదావరి నీటితో నిండు కుండలా ఉన్న బ్యారేజ్‌ను పరిశీలించారు. గోదావరి నీటితో బ్యారేజ్ నిండుగా ఎంతో ఆహ్లాదంగా కనిపిస్తోందని తెలిపారు. ఎల్‌నినో కారణంగా తీవ్ర వర్షాబావ పరిస్థితుల్లో పట్టిసీమ నీరు పంటలకు జీవం పోస్తోందని అభిప్రాయ పడ్డారు. సమర్ధ నీటి నిర్వహణ ద్వారా ఎల్‌నినో పరిస్థితుల్లో సాగు నీటి ఇబ్బందులు అధిగ



మించేందుకు అన్ని విధాలా పనిచేయాలని అధికారుల కు సూచించారు. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా సమృద్ధిగా గోదావరి జలాలువస్తున్న నేపథ్యంలో ప్రకాశం బ్యారేజి దిగువన వివిధ కాలువల ద్వారా డెల్టాలోని పంటలకు నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. పట్టిసీమ ద్వారా ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 17.52 టీఎంసీల నీటిని కృష్ణానదికి తరలించినట్లు అధికారులు వివరిం చారు. ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాల కారణంగా గోదావరి నది నుంచి ఇప్పటివరకు 521 టీఎంసీల నీరు సముద్రంలో కలిసినట్లు తెలిపారు.కృష్ణా తూర్పు ప్రధాన కాలువ నుంచి 3928 క్యూసెక్కులు, కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువ నుంచి 3115 క్యూసెక్కులు, గుంటూరు చానల్ నుంచి 115 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. డెల్టాకు నీటి సరఫరా కోసం మొత్తం కాలువలకు 7,158 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు వివరించారు.

## ఆదివాసీల ఆత్మగౌరవం పెంపొందిస్తాం

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు**



అమరావతి(చైతన్యరథం): ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గిరిజన సోదరసోదరీ మణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అడవితో, ప్రకృతితో ముడిపడి ఉన్న గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, వారి విశిష్ట మైన జీవన విధానం మన సమాజానికి ఎంతోగర్వకారణం. అందుకే ఆదివాసీల విద్య,ఆరోగ్యం, ఉపాధి రంగాలు మెరుగుపరిచి వారి సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉండటం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తూ వారి స్వయం సమృద్ధి, ప్రగతే ధ్యేయంగా ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని తెలిపారు.

### మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజన సోదర సోదరీ మణులకు మంత్రి నారా లోకేష్ ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీ సంస్కృతి అంటే ప్రకృతితో కలిసి జీవించే ఒక జీవనతత్వం. పరస్పర సహకారం, మంచితనం, మానవత్వ రూపాలు ఆదివాసీలు. ప్రజాప్రభుత్వం ఆదివాసీల సమ గ్ర అభ్యున్నతితో పాటు వారి సంస్కృతి, హక్కులను పరిరక్షించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.





## మెడికో ప్రియాంక మృతిపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆవేదన

- బాధిత కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం
- అన్నివిధాలా వారికి అండగా ఉంటామని భరోసా
- నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూడాలని ఆదేశం

అమరావతి(చైతన్యరథం): రాజమండ్రిలో ఈ నెల 3వ తేదీన యువకులు కారుతో ఢీకొట్టిన ఘటనలో మెడికో ప్రియాంకప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. నాటి ఘటనలో గాయపడిన ప్రియాంక మృతి చెందిందనే వార్త తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న ఒక వైద్య విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసు



పత్రిలో చికిత్స పొందుతూ ప్రియాంక ప్రాణాలు కోల్పోయిన ఘటనపై జిల్లా అధికారులతో గతంలోనే సీఎం ఓసారి సమీక్షించారు.

ఆదివారం కూడా టెలీకాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులతో మరోసారి మాట్లాడి కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రియాంక మృతికి కారణమైన నిందితులను ఇప్పటికే అరెస్టు చేసి జైలుకు పంపామని ఎస్పీ వివరించారు. నిర్లక్ష్యంతో నిండు ప్రాణం తీసిన వారిపై కఠిన సెక్షన్లతో శిక్షలుపడేలా చూడాలని సీఎం ఆదేశించారు. ప్రియాంకకు ప్రమాదం జరిగిన అనంతరం రాజమండ్రిలో చికిత్స అందించడం, తరువాత కుటుంబ సభ్యులు ఆమెను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించిన విషయాన్ని అధికారులు వివరించారు. బాధిత కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం అందించాలని సీఎం ఆదేశించారు. అదేవిధంగా బాధిత కుటుంబానికి ఇతరత్రా అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు.

## 14వ రోజుకు.. ఇంటింటికి టీడీపీ

- 40 లక్షల గడపలను సందర్శించిన పార్టీ శ్రేణులు
- నేడు 3.53 లక్షల ఇళ్లు టీడీపీ నేతల సందర్శన
- ఇంచార్జి మంత్రులు క్షేత్రస్థాయికి వెళ్లాలని లోకేష్ ఆదేశం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన అందించిన భరోసాను, సంక్షేమ విప్లవాన్ని గడప గడపకూ చేరవేస్తూ తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'ఇంటింటికీ తెలుగుదేశం -2 ఏళ్ల నమ్మకం" కార్యక్రమం విజయవంతంగా 14వ రోజుకు చేరింది. ప్రజల నుంచి వెల్లువెత్తుతున్న అపూర్వ స్పందనతో ఈ కార్యక్రమం వేగంగా సాగుతోంది. గత 14 రోజుల్లో పార్టీశ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా 40.74 లక్షలకు పైగా కుటుంబాలను ప్రత్యక్షంగా కలుసుకున్నారు. నేడు ఒక్క రోజులో 3,53,294 ఇళ్లను సందర్శించి, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ముఖ్యంగా ఎన్నికల మేనిఫెస్టోలోని 'సూపర్ సిక్స్' హామీల అమలు తీరును, పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి వివరిస్తూ పార్టీ నాయకులు ముందుకుసాగుతున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నుంచి గ్రామస్థాయి కార్యకర్తల వరకు అందరూ సమన్వయంతో పండుగ వాతావరణంలో పర్యటనలను కొనసాగిస్తున్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని ఈ కార్యక్రమం మరింత బలపరుస్తోంది.

### నారా లోకేష్ దిశానిర్దేశం...

కార్యక్రమం మరింత సమర్థవంతంగా సాగాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా క్లస్టర్, మండలస్థాయి నాయకులను ఫోకస్ బూత్‌లకు అనుసంధానించారు. ఇన్‌ఛార్జ్ మంత్రులు తమకు కేటాయించిన జిల్లాల్లో తప్పనిసరిగా పర్యటించాలని, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై ప్రభుత్వ అభివృద్ధిని వివరించాలని మంత్రి లోకేష్ ఆదేశాలు జారీ చేశారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి కొలుసు

కలిదిండి (చైతన్య రథం): 'మీ భూమి.. మీ హక్కు' పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో భాగంగా నేడు కలిదిండిలో పర్యటించనున్న సీఎం చంద్రబాబు నాయుడి పర్యటన ఏర్పాట్లను మంత్రి కొలుసు పార్థసారథి ఆదివారం సమీక్షించారు. హెలిప్యాడ్, ప్రజావేదిక, క్యాడర్ సమావేశం, ట్రాన్స్‌పోర్ట్, భోజనాలు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి, మాజీ ఎమ్మెల్యే గంటా మురళి, ముఖ్యమంత్రి కార్యక్రమం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, మాజీ పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ కొత్త నాగబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆత్మగౌరవం, అభ్యున్నతికి

# కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### - గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి



విజయవాడ (చైతన్య రథం): గిరిజనులు ఆత్మగౌరవంతో జీవించేలా వారి సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం గిరిజన సంక్షేమ శాఖ నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో కలసి పాల్గొన్నారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి కల్పించేందుకు బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు, కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీలు ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. సుమారు రెండు లక్షలమంది గిరిజన విద్యార్థులకు వసతి గృహాల ద్వారా ఉచిత విద్య అందిస్తున్నామని, మెగా డీఎస్సీ ద్వారా పెద్ద సంఖ్యలో గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. గత ప్రభుత్వం రద్దు చేసిన 18 గిరిజన సంక్షేమ పథకాలను పునరుద్ధరించి ఐటీడీఏలను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో భారీగా నిధులు ఖర్చు చేస్తున్నామని, డోలీ మోతల సమస్య నివారణకు రహదారులు, ఫీడర్ అంబులెన్సులు, గర్భిణుల వసతి సదుపాయాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంతో పాటు గిరిజనుల సంస్కృతి, కళలకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. గిరిజన కళ థింసా నృత్యానికి గిన్నిస్ వరల్డ్ రికార్డు ద్వారా అంతర్జాతీయ గుర్తింపు లభించిందని తెలిపారు. గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందినప్పుడే నిజమైన 'స్వర్ణాంధ్ర' సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విజయవాడ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ, గిరిజన విద్యార్థులకు గురుకులాలు, నాణ్యమైన భోజనం, నైపుణ్యాభివృద్ధి శిక్షణతో పాటు ఐఏఎస్, గ్రూప్-1, డీఎస్సీవంటి పోటీ పరీక్షలకు శిక్షణ అందిస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాలకు రోడ్డు కనెక్టివిటీ, వైద్య సదుపాయాలు, మొబైల్ ఆస్పత్రులు, టూవీలర్ అంబులెన్సులు, ఉచిత రేషన్‌వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. భవిష్యత్తులో లక్ష ఎకరాల్లో కాఫీ సాగును విస్తరించి గిరిజనుల ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ, గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. గిరిజన ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, వైద్య సదుపాయాలను మెరుగుపరిచినట్టు తెలిపారు. గిరిజన యువత ఉద్యోగ అవకాశాలకు సంబంధించి ప్రభుత్వం న్యాయ నిపుణులతో చర్చించి చట్టబద్ధమైన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ గిరిజన విద్య కోసం రూ.1,353 కోట్లు కేటాయించి 1.63 లక్షలమంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తున్నామని తెలిపారు. డీఎస్సీ ద్వారా 1,916 మంది కొత్త ఉపాధ్యాయులను నియమించి గిరిజన ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామన్నారు. గిరిజన యువతకు ఉచిత సివిల్స్ కోచింగ్, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందిస్తున్నామని, రాబోయే ఐదేళ్లలో లక్ష ఎకరాల్లో కాఫీ సాగు విస్తరణతో పాటు పసుపు, రబ్బర్ హబ్‌ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. గిరిజనుల హక్కుల పరిరక్షణకు 1/70 చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కాఫీ పంటను పండిస్తున్న గిరిజనరైతు కొర్రా రాంబాబు, డ్వాక్రా గిరిజన మహిళ రావూరి గాయత్రి ముఖ్యమంత్రి సమక్షంలో మాట్లాడారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎస్ భార్గవి, జిల్లా కలెక్టర్ జి లక్ష్మీశా,విజయవాడ తూర్పుఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్, ఎస్టీ కమిషన్ సభ్యులు గొర్ల సునీత,గిరిజన నాయకులు ఇద్దేశ్రీ, ధన్నుదొర, దారా నాయక్, శ్రీనివాసరెడ్డి, మోజోరి తేజావతి, గంగులయ్య,భూదేవి తదితరులు పాల్గొన్నారు.



## బురుజు ఎక్కిన టీచర్లు..

# తాడేపల్లి ప్యాలెస్ ఎక్కలేరా?

- జగన్ వైఖరి మారకుంటే ప్రజాగ్రహం తప్పదు
- వైసీపీపై నిప్పులు చెరిగిన మంత్రి సవిత



కడప (చైతన్య రథం): "కొండారెడ్డి బురుజు ఎక్కిన టీచర్లకు.. తాడేపల్లి ప్యాలెస్ ఎక్కటం పెద్ద లెక్క కాదు. డీఎస్సీ 2025 నిర్వహణపై విషప్రచారం మానుకోకుంటే ఆపరిస్థితి వచ్చినాఆశ్చర్య పోవాల్సిన పనిలేదని జగన్ గ్రహిస్తే మంచిది" అని బీసీ సంక్షేమ మంత్రి సవిత తీవ్ర స్వరంతో హెచ్చరించారు. మెగా డిఎస్సీ 2025పై వైసీపీ ఉద్దేశ పూర్వకంగా నిర్వహిస్తోన్న అసత్య ప్రచారాన్ని తిప్పికొడుతూ డిఎస్సీలో ప్రతిభ ప్రదర్శించి టీచర్ ఉద్యోగాలకు ఎంపికైన వారి కుటుంబాలు కొండారెడ్డి బురుజుపై నుంచి ప్రదర్శనగా వైసీపీకి హెచ్చరిక చేయడం తెలిసిందే.ఈ నేపథ్యంలో జగన్ విధ్వంస వైఖరి, వైసీపీ అనుచిత ప్రవర్తన పై మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తచేస్తూ వీడియోవిడుదల చేశారు. ఆ వీడియో మంత్రి సవిత "నిన్న జగన్‌పై తిరుగుబాటుకు పులివెందుల సహా రాయలసీమ ఉపాధ్యాయులంతా కదిలి సమర శంఖం పూరించారు. ఒకరి కష్టాన్ని, ప్రతిభను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదన్నది గొడ్డలిపార్టీకి ఓ హెచ్చరిక. డీఎస్సీ 2025 నిర్వహణపై ఎలాంటి అనుమానాలున్నా... దమ్ము ధైర్యముంటే అసెంబ్లీకి రావాలి. జగన్‌కు ఎంతసేపైనా మైక్ ఇచ్చి గౌరవంగా మాట్లాడిస్తాం. అవసరమైతే ఒకరోజంతా మెగా డీఎస్సీపై అసెంబ్లీ వేదికగా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. నీతి, నిజాయితీ, దమ్ము, ధైర్యం లాంటివి ఏమాత్రం ఉన్నా డీఎస్సీపై అసెంబ్లీకి వచ్చి తేల్చుకోవాలి. డీఎస్సీ అంటేనే జగన్‌కు మొదటి నుంచీ ద్వేషం. 16వేల కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపితే వారందరినీ గొడ్డలి పార్టీ అవమానిస్తోంది. అధికారం ఉన్నా, ఊడినా టీచర్లను అవమానించటమే పనిగా పెట్టుకోవటం జగన్‌కు ఎంతమాత్రం తగదు" అని మంత్రి సవిత తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

# ఆదివాసీల అభ్యున్నతికి కూటమి కృషి

- చంద్రబాబు పాలనతోనే గిరిజనాభివృద్ధి
- మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి




ఒంగోలు (చైతన్య రథం): ఆదివాసీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఒంగోలు నగరంలోని గిరిజన భవనంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో మంత్రి స్వామితోపాటు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఇన్చార్జి డిఆర్ఓ మాధురి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ముందుగా అల్లూరి సీతారామరాజు, ఇతర గిరిజన వీరుల చిత్రపటాలకు వీరు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ సమర్థంగా అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఎస్టీలకు కేటాయించిన నిధులే దీనికి నిదర్శనమన్నారు. గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నామని, ఆర్.ఓ.ఎఫ్.ఆర్. చట్టం కింద గిరిజనులకు 4.55 లక్షల ఎకరాలు కేటాయించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 4152 అత్యంత వెనుకబడిన గిరిజన ఆవాసాలకు (పి.వి.టి.జీ.లు) 11 సంక్షేమ పథకాలను విస్తరింప చేశామన్నారు. గిరిజనుల విద్యపై ప్రత్యేకదృష్టి సారించి ఆశ్రమ పాఠశాలలు, ఏకలవ్య పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రూ.198 కోట్లతో 74 గిరిజన పాఠశాలల్లో అదనపు భవనాలు నిర్మించామన్నారు. సికిల్ సెల్ ఎనీమియా బారినపడిన గిరిజనులకు నెలకు పదివేల రూపాయలు చొప్పున పెన్షన్ అందిస్తున్నామన్నారు. గత ఏడాది విశాఖలో యోగాసనాలు, ఇటీవల భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రారంభోత్సవం సందర్భంగా 13,000 మంది గిరిజనుల థింసా నృత్యాలు గిన్నిస్ రికార్డు సాధించాయన్నారు. గిరిజనుల అభివృద్ధికి, వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు చిత్తశుద్ధితో ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పునరుద్ఘాటించారు.



# ఏపీ అభివృద్ధి ప్రయాణంలో రైజింగ్ స్టార్

- పెట్టుబడుల ఆకర్షణ నుంచి టెక్నాలజీ విప్లవం వరకు..
- 'స్వర్ణాంధ్ర' లక్ష్య సాధనకు వేగంగా అడుగులు
- మరోసారి జాతీయస్థాయిలో యువనేతకు గుర్తింపు
- ఫార్చ్యూన్ ఇండియా సంచికలో ప్రస్తావిస్తూ కథనం

అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణం మరోసారి జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. పెట్టు బడులను ఆకర్షించడం, టెక్నాలజీ ఆధారిత వృద్ధిని వేగవంతం చేయడం, మౌలికవసతులను బలోపేతం చేయడం, యువతకు అవకాశాలు కల్పించడం వంటి అంశాల్లో రాష్ట్రం వేస్తున్న అడుగు లకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోంది. ఈ నేపథ్యంలో ఫార్చ్యూన్ ఇండియా తాజా సంచికలో ఏపీ అభివృద్ధి కథనాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ యువ నాయకత్వానికి ప్రతీకగా మంత్రి నారా లోకేష్‌ను కవర్ పర్సనాలిటీగా నిలపడం ప్రాధాన్యత సంత రించుకుంది. ఒకప్పుడు పెట్టుబడుల కోసం ఎదురుచూసే రాష్ట్రం గా కనిపించిన ఆంధ్రప్రదేశ్.. ఇప్పుడు ప్రపంచస్థాయి సంస్థలను ఆకర్షించే గమ్యస్థానంగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకు సాగు తోంది. ఈ మార్పు వెనుక పాలనలో వేగం, విధానాల్లో స్పష్టత, పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం, టెక్నాలజీ వినియో గం వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యంఇస్తోంది.




### ఎంవోయూలు కాదు.. నేలపై ప్రాజెక్టులే లక్ష్యం

పెట్టుబడుల విషయంలో కేవలం భారీ ప్రకటనలు, ఎంఓ యూలతో సరిపెట్టుకోవడం కాకుండా అవి వాస్తవ ప్రాజెక్టులుగా మారి నేలపై కనిపించాలన్నది నారా లోకేష్ స్పష్టమైన వైఖరి. పెట్టుబడి ప్రతిపాదన రావడం మొదటి అడుగు మాత్రమే. ఆ పెట్టుబడి వాస్తవ రూపం దాల్చి పరిశ్రమగా మారాలి.. పరిశ్రమ ఉద్యోగాలు సృష్టించాలి.. ఉద్యోగాలు స్థానిక యువతకు అవకా శాలుగా మారాలి.. ఆర్థిక కార్యకలాపాలు పెరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలి. ఇదే దిశగా ప్రభుత్వం పెట్టుబ డుల సాధనలో వేగం, అమలులో పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇస్తోంది. ఇది కేవలం పెట్టుబడుల సంఖ్యను పెంచే ప్రయత్నం కాదు. పెట్టుబడి, పరిశ్రమ, ఉపాధి, ఆదాయం, ఆర్థిక వృద్ధి అనే పూర్తి ఎకోసిస్టమ్‌ను నిర్మించాలన్న ఆలోచన.

### టెక్నాలజీకి ఏపీని కొత్త చిరునామాగా మార్చే ప్రయత్నం

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో టెక్నాలజీ కీలక శక్తిగా మారిన నేప థ్యంలో ఆంధ్రప్రదేశ్‌ను కూడా టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డేటా సెంటర్లు, ఎలక్ట్రాని క్స్, ఐటీ రంగాలకు ప్రముఖ కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకుసాగుతోంది. విశాఖపట్నాన్ని డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హబ్‌గా అభివృద్ధి చేయడం, గ్లోబల్ టెక్ సంస్థలను రాష్ట్రానికి ఆకర్షించడం, యువతకు కొత్త తరహా నైపుణ్యాలు అందించడం వంటి చర్యలు భవిష్యత్ ఆర్థిక వ్యవస్థకు పునాది వేస్తున్నాయి. టెక్నాలజీ అంటే కేవలం ఐటీ ఉద్యోగాలు మాత్రమే కాదు. దాని చుట్టూ ఏర్పడే స్టార్టప్‌లు, సర్వీసులు, రియల్ ఎస్టేట్, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి అనేక రంగాలకు కూడా అది కొత్త అవకాశాలను సృష్టిస్తుంది.

### 'స్వర్ణాంధ్ర'.. 2047కి భారీ లక్ష్యం

ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి $2.4 ట్రిలియన్‌కు పైబడిన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న 'స్వర్ణాంధ్ర' విజన్ రాష్ట్ర అభివృద్ధికి దీర్ఘకాలిక దిశను నిర్దేశిస్తోంది. ఈ లక్ష్యంలో భాగంగా $ 42,000కు పైగా తలసరి ఆదాయం, $450 బిలియన్లకు పైగా ఎగుమతులు, ప్రపంచస్థాయి టెక్నాలజీ, పెట్టుబడి ఎకోసిస్టమ్, భారీ మౌలికవసతుల అభివృద్ధి, ప్రపంచస్థాయి గ్రీన్‌ఫీల్డ్ రాజధాని అమరావతి వంటి లక్ష్యాలను రాష్ట్రం నిర్దేశించుకుంది. ఈ లక్ష్యా లు కేవలం సంఖ్యలు కాదు. రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం, యువతకు నాణ్యమైన ఉపాధి కల్పించడం, పెట్టుబ డులకు అనుకూల వాతావరణం సృష్టించడం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఏపీకి బలమైన స్థానం కల్పించడం అనే విస్తృత లక్ష్యాని కి అవి ప్రతిబింబాలు.

### అమరావతి.. అభివృద్ధికి కొత్త ఇంజన్

ప్రపంచ స్థాయి గ్రీన్‌ఫీల్డ్ రాజధాని అమరావతి నిర్మాణం కూడా ఈ విస్తృత అభివృద్ధి వ్యూహంలో కీలక భాగం. అమరావతి కేవలం పరిపాలనా రాజధానిగా కాకుండా.. ఆర్థిక, సాంకేతిక, విద్య, వాణిజ్య, పెట్టుబడి కార్యకలాపాలకు కేంద్రంగా ఎదగాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకుసాగుతోంది. ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, ఆధునిక నగర ప్రణాళిక, పెట్టుబడులకు అనుకూల వాతావరణం వంటి అంశాలతో అమరావతి భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఒక కీలక చోదకశక్తిగా మారనుంది.

### యువ నాయకత్వానికి జాతీయ గుర్తింపు

ఫార్చ్యూన్ ఇండియా కవర్‌పై నారా లోకేశ్‌కు చోటు దక్కడం కేవలం ఒక వ్యక్తికి లభించిన గుర్తింపుగా చూడలేం. ఇది మారు తున్న ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశకు కూడా జాతీయస్థాయిలో లభిస్తున్న గుర్తింపుగా చూడవచ్చు. అదే సమయంలో ఫార్చ్యూన్ ఇండియా 40 అండర్ 40 వంటి వేదికలు దేశ భవిష్యత్‌ను నిర్మిస్తున్న యువ నాయకులు, పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. భారతదేశం తదుపరి దశ వృద్ధి కేవలం సంప్రదాయ వ్యాపార సంస్థలపై ఆధారపడకుండా యువ నాయకత్వం, ఆవిష్కరణలు, టెక్నాలజీ, వేగవంతమైన అమలు వంటి అంశాలపై ఆధారపడబోతోందన్న సంకేతాన్ని ఇది ఇస్తోం ది. ఆ మార్పులో ఆంధ్రప్రదేశ్ తన స్థానాన్ని బలపరుచుకోవాలన్న లక్ష్యంతో ముందుకుసాగుతోంది.

### ప్రకటనల నుంచి అమలుకు..ఇదే కొత్త పాలనా శైలి

పెట్టుబడులను ఆకర్షించడం ఒక వైపు.. వాటిని వాస్తవ ప్రాజెక్టులుగా మార్చడం మరో వైపు.. యువతకు ఉద్యోగాలు కల్పించడం ఒక వైపు.. వారికి అవసరమైన నైపుణ్యాలను అందించడం మరో వైపు..టెక్నాలజీని తీసుకురావడం ఒక వైపు.. దాన్ని ప్రజల జీవితాల్లో ఉపయోగపడేలా చేయడం మరో వైపు..ఈ సమగ్ర దృక్పథంతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణం సాగుతోంది. ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానం.. టెక్నాలజీకి కేంద్రం.. యువతకు అవకాశాల వేదిక.. ఆధునిక మౌలికవసతులకు చిరునామా.. $2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో ముందుకు సాగే స్వర్ణాంధ్ర! జాతీయ స్థాయిలో వెలుగులోకి వచ్చిన ఈ కథనం.. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌పై ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తోంది. ఏపీ ఇక అవకాశాల కోసం ఎదురుచూసే రాష్ట్రం కాదు.. అవకాశాలను సృష్టించే రాష్ట్రంగా ఎదగాలన్న లక్ష్యంతో స్వర్ణాంధ్ర 2047.. సంకల్పం నుంచి సాకారం దిశగా ముందుకు సాగుతోంది.

---

# పీజీ వైద్య విద్యార్థిని ప్రియాంక మరణం బాధించింది

**- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విచారం**



అమరావతి (చైతన్య రథం) రాజమహేంద్రవరంలో మద్యం మత్తులో యువకులు కారును నిర్లక్ష్యంగా నడిపి ఢీకొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడిన పీజీ వైద్య విద్యార్థిని ప్రియాంక మృతి తనను కలచి వేసిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ప్రియాంక మృతిపై స్పందిస్తూ.. "భవిష్యత్తులో వైద్యురాలిగా ఎంతోమందికి సేవలు అందించాల్సిన ఆమె ఇలా అర్థాంతరంగా కన్నుమూయడం బాధాకరం. నిర్లక్ష్యంగా కారు నడిపి నిండు ప్రాణాన్ని బలిగొన్న నిందితులకు కఠిన శిక్షలు పడేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రియాంక ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు.

### అత్యంత విషాదకరం: ఎంపీ పురందేశ్వరి

వైద్య విద్యార్థిని ప్రియాంక దుర్మరణం అత్యంత విషాదకరమని, ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఆదివారం ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. ప్రియాంకకు న్యాయం జరగాలని కోరుతూ రాజమహేంద్రవరంలోని జీఎస్ఎల్ విద్యాసంస్థల యాజమాన్యం, వైద్య విద్యార్థులతో కలిసి కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొని సంఘీభావం తెలిపారు.



అనంతరం నిర్వహించిన ర్యాలీలో పాల్గొని బాధిత కుటుంబానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ "ప్రియాంక మృతి చెందిందన్న వార్త తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. ఎక్కడో చిన్న ఆశ ఉన్నప్పటికీ ఆమెను కాపాడుకోలేక పోవడం బాధాకరం. భవిష్యత్తులో ప్రజలకు సేవ చేయాల్సిన ఒక యువ వైద్య విద్యార్థిని ఇలా ప్రాణాలు కోల్పోవడం సమాజానికే తీరని లోటు" అని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం లేదా ఏ రూపంలోనైనా ఈ ఘటనకు కారణమైన నిందితులను చట్టం ముందుకు



తీసుకువచ్చి కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించి అవసరమైన చర్యలు చేపట్టారని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఈ అంశాన్ని విడిచిపెట్టబోమని పురందేశ్వరి స్పష్టం చేశారు. ప్రియాంక ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఇటువంటి విషాద ఘటనలు మరలా పునరావృతం కాకుండా సంబంధిత వ్యవస్థలు మరింత బాధ్యతతో వ్యవహరించాలని ఎంపీ పురందేశ్వరి కోరారు.

### మంత్రి నిమ్మల దిగ్భ్రాంతి

వైద్య విద్యార్థిని ప్రియాంక మరణం సమాచారం తెలియడంతో జల వనరుల మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. రాజమండ్రిలో మెడికో ప్రియాంక మృతి తీవ్రంగా కలిచివేసిందని వ్యాఖ్యానించారు.



ప్రియాంక మృతికి కారణమైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి జైలుకు పంపారని, ప్రియాంక కుటుంబానికి ప్రభుత్వం అన్నిరకాలుగా అండగా ఉంటుందని మంత్రి నిమ్మల హామీ ఇచ్చారు.

### మంత్రి దుర్గేష్ దిగ్భ్రాంతి

వైద్య విద్యార్థిని ప్రియాంక మరణంపట్ల మంత్రి కందుల దుర్గేష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు బాధితురాలి కుటుంబానికి ఇప్పటివరకు అయిన వైద్య ఖర్చులతోపాటు రూ.20 లక్షల పరి హారం ప్రకటిం చారు. విచారకర ఘటనను మొదటి నుండి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణిం చిందన్నారు. బాధ్యు లెవరినీ విడిచిపెట్టే ప్రసక్తి లేదని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. కేసు విచారణను వేగవంతం చేసి త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని దుర్గేష్ హామీ ఇచ్చారు. ఇప్పటికే కేసుకు సంబంధించి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని, బాధ్యులకు కఠిన శిక్షపడేలా సమగ్ర విచారణ జరిపించాలన్న సీఎం ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయన్నారు. భవిష్యత్తులో ఇటువంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన నిబంధనలు అమలు చేస్తామని అంటూ.. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని, తగిన న్యాయం చేస్తుందని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు.



# ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికీ అండగా సీఎం సహాయనిధి

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, టెక్కలి నియోజకవర్గంలో 441 మందికి రూ.4.83 కోట్ల సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం, 44 మంది లబ్ధిదారులకు రూ.22.83 లక్షల చెక్కుల పంపిణీ**



కోటబొమ్మాళి (చైతన్యరథం): ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) భరోసాగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. అనారోగ్యంతో సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్న అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కోటబొమ్మాళి మండలం ఎన్టీఆర్ భవన్‌లో ఆదివారం నాలుగు మండలాల పరిధిలోని సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు మంత్రి అచ్చెన్నాయుడు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 44 మంది లబ్ధిదారులకు రూ.22,83,053 విలువైన ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

తమ కార్యాలయానికి కార్యాలయానికి ఇప్పటివరకు 557 సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులు అందగా, వాటిలో 441 మంది లబ్ధిదారులకురూ.4,83,30,503 మేర ఆర్థిక సహాయం మంజూరైనట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం పరిశీలనలో ఉన్న మిగిలిన దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించి అర్హులైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

### అర్హులకు సీఎంఆర్ఎఫ్ అందేలా కార్యకర్తలు చొరవ చూపాలి

గ్రామాల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు అందుబాటులో లేక సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్న అర్హులైన వారి వివరాలను గుర్తించి, అవసరమైన దరఖాస్తులు, సంబంధిత వైద్య పత్రాలను సేకరించి సమర్పించాలని మంత్రి పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలవడం ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

### ప్రతి ఎకరాకు సాగునీరు.. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు

టెక్కలి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. తాగునీటి ప్రాజెక్టుల కోసం సుమారు రూ.640 కోట్ల నిధులు మంజూరయ్యాయని, ఈ నెల 18న టెండర్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే పెద్దఎత్తున పనులకు శంకుస్థాపనలు చేపడతామని తెలిపారు. ఏడాదిన్నర వ్యవధిలో హిరమండలం రిజర్వాయర్ నుంచి ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి కొళాయిల ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

### నేరడి బ్యారేజీతో వంశధార జలాలకు కొత్త భరోసా

దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న వంశధార, నేరడి బ్యారేజీ సమస్యకు పరిష్కారం లభించిందని మంత్రి తెలిపారు. 19 టీఎంసీల నీటిని నిల్వ చేసే వంశధార రిజర్వాయర్‌కు నేరడి బ్యారేజీ అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఒడిశాతో సుమారు ఆరు దశాబ్దాలుగా కొనసాగుతున్న సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రత్యేక చొరవతో పరిష్కరించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయించడంతో మార్గం సుగమమైందన్నారు. నేరడి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి అంచనాల రూపకల్పన పనులను అధికారులు వేగవంతం చేశారని చెప్పారు.

నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో మట్టి రోడ్లకు స్వస్తి పలికి సిమెంట్, తారు రోడ్ల నిర్మాణాన్ని పెద్దఎత్తున చేపట్టామని మంత్రి తెలిపారు. ఇప్పటికే సుమారు 80 శాతం రహదారి పనులు పూర్తయ్యాయని, మిగిలిన 20 శాతం పనులను పూర్తి చేసేందుకు మరో రూ.350 కోట్ల నిధులు మంజూరు చేశామని వెల్లడించారు.

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ముందంజలో ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. 'సూపర్ సిక్స్' హామీలతో పాటు వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీల్లో 99 శాతం మేర నెరవేర్చామని తెలిపారు. సామాజిక భద్రతా పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచడంతో పాటు, 'అన్నదాత సుఖీభవ' కింద రైతులకు రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, మత్స్యకారులకు ఉపాధి భృతి వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామనివివరించారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రత్యేకంగా రూ.5 లక్షల ప్రమాద బీమా పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చామని, ప్రమాదవశాత్తు మత్స్యకారుడు మరణించిన సందర్భంలో యాప్‌లో నమోదు చేసుకున్న కుటుంబానికి 24 గంటల్లోనే ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

### అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త గ్రామాల్లో ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట సమయం కేటాయించి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సీఎంఆర్ఎఫ్ సహాయం, రహదారులు, తాగునీటి ప్రాజెక్టులు, సాగునీటి పనులను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి యాప్‌లో నమోదు చేయాలని, ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండటం వల్లే నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం సాధ్యమవుతోందని మంత్రి తెలిపారు. టెక్కలి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ప్రజల కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు ప్రభుత్వం, పార్టీ నాయకత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రతి కార్యకర్త నాయకుడిగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలని మంత్రిఅచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జక్కులనెక్కలంలో ఇంటింటికీ టీడీపీ

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు**



గన్నవరం (చైతన్యరథం): మండలం జక్కులనెక్కలం గ్రామంలో నిర్వహించిన '2 ఏళ్ల నమ్మకం , అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, గన్నవరం నియోజకవర్గంలో చేపట్టిన పనులను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన పీసీ వాల్, సీసీ డ్రైన్లు, కల్వర్టులు, సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జక్కులనెక్కలం వంటి చిన్న గ్రామానికే రూ.1.43 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి రెండు కొత్త 63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు రూ.30 లక్షలతో పనులు చేసినట్లు చెప్పారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు రూ.50 లక్షలు, అంగన్‌వాడీ కేంద్ర ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.5 లక్షలు, కాలువ అభివృద్ధి పనులకు రూ.60 లక్షలు తో అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. హైవే నుంచి జక్కులనెక్కలం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1.26 కోట్ల నిధులు మంజూరయ్యాయని, ప్రస్తుతం టెండర్ దశలో ఉన్న ఈ పనులు త్వరలో ప్రారంభమవుతాయని వెల్లడించారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామంలో 705 ఓట్లు ఉండగా 474 మంది గ్రామస్తులకు ఇంటి వద్దే ఉచిత రక్త పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముస్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, నర్సులు, సిబ్బంది సమిష్టి కృషితో ఈ కార్యక్రమం విజయవంతమైందని కొనియాడారు. ఈ విధానాన్ని ఇతర గ్రామాల్లో కూడా అమలు చేయాలని సూచించారు. ప్రజలు ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ముందస్తు ఆరోగ్య పరీక్షల ద్వారా వ్యాధులను గుర్తించి చికిత్స అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎన్నికల్లో 3 వంతెనల నిర్మాణం కోసం హామీ ఇచ్చానని ఇప్పటికే ఒక వంతెనకు ఆమోదం లభించిందని, మిగిలిన రెండింటికీ కూడా నిధులు తీసుకొచ్చి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఈ గ్రామానికి తగిన అభివృద్ధి జరగలేదని, గత ఐదేళ్లలో రూ.25 లక్షల పనులు కూడా జరగని పరిస్థితి ఉండగా, ప్రస్తుతం భారీ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన వారు గ్రామానికి అరుదుగా వచ్చారని, తాను మాత్రం రెండేళ్లలోనే సుమారు ఏడు సార్లు గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నానని యార్లగడ్డ తెలిపారు. పశుగ్రాస కొరత ఏర్పడిన సమయంలో కామధేను వారి సహకారంతో ఉచితంగా పశువులకు దాణా పంపిణీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, , పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనసేన నేతకు టీడీపీ నేత బుద్దా వెంకన్న పరామర్శ

విజయవాడ (చైతన్యరథం): జనసేన పార్టీకి చెందిన 48వ డివిజన్ మాజీ కార్పొరేటర్ అత్తులూరి పెదబాబు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బుద్ద వెంకన్న పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు, సామినేని ఉదయభాను ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ మండలి రాజేష్, మహాదేవ్ అప్పాజీ, మారుపిళ్ల రాజేష్, మైలవరపు దుర్గారావు, అజయ్ వర్మ, రామకృష్ణ, టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి

## రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి పిలుపు

ఏలూరు/కలిదిండి (చైతన్యరథం): కలిదిండి మండలంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్న "మీభూమి మీహక్కు" రాజముద్రతో పొందుపరిచిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని ఒక పండుగ వాతావరణంలో నిర్వహించి, విజయవంతం చెయ్యాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి అధికారులను ఆదేశించారు. ఆదివారం కలిదిండి ప్రభుత్వ జూనియర్ కాలేజీ హెలిప్యాడ్, ప్రజావేదిక, తహశీల్దారు కార్యాలయం, క్యాడరు సమావేశం, ట్రాన్స్‌పోర్ట్, భోజనాలు, పార్కింగు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలుసూచనలు చేశారు. మంత్రితోపాటు ఎమ్మెల్యేలు డా.కామినేని శ్రీనివాస్, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వర రావు, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ లు పాల్గొన్నారు. అనంతరం అగ్రికల్చర్ మార్కెటు కమిటీ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి పర్యటనపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి



కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్తు, వైద్య సదుపాయాలు తదితర అంశాలుపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు. సంబంధిత శాఖలు అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, పర్యటన సజావుగా జరిగేలా అవసరమైన అన్నిచర్యలు చేపట్టాలని ఆదేశించారు. పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తిచెయ్యాలని ఆదేశించారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, లోటుపాట్లు ఉంటే వెనువెంటనే సరిదిద్దాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముఖ్యమంత్రి పర్యటనను ఒక పండుగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సందర్భంగా నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టామని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమకు జరిగిన లబ్ధిని తెలియజెయ్యాలని, అభిమానం, ఆనందంతో ఘనస్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనతో నియోజకవర్గ అభివృద్ధికి, సంక్షేమానికి మరింత ఊతం లభిస్తుందని, ప్రజలు ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం.శ్రీదేవి, సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జెడ్పీ సిఈవో పి.జగదాంబ, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, వివిధ శాఖలు అధికారులు, మాజీ ఎమ్మెల్యే గంటా మురళీరామకృష్ణ, మాజీ శాసన మండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, మాజీ పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ కొత్త నాగబాబు, ప్రజా ప్రతినిధులు, నియోజవర్గ ప్రముఖులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు నాయకత్వంలోనే ఆదివాసీల అభ్యున్నతి సాధ్యం: ఎంపీ కేశినేని చిన్ని




విజయవాడ(చైతన్యరథం): ఆదివాసీ, గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, హక్కుల పరిరక్షణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీలు కేవలం అడవుల్లో నివసించే ప్రజలు కాదని, నేల, నీరు, ప్రకృతితో వేల ఏళ్లుగా అనుబంధం కలిగిన మూలవాసుల వారసులని చిన్ని పేర్కొన్నారు. "వారి చరిత్ర మన చరిత్రకు ముందుమాట" అని అన్నారు. ప్రకృతిని జయించకుండా, దానితో సహజీవనం చేస్తూ జీవించిన గొప్ప సంస్కృతి ఆదివాసీలదని కొనియాడారు.

### గిరిజన మహిళకు రాష్ట్రపతి పదవి సామాజిక న్యాయానికి నిదర్శనం

ద్రౌపది ముర్మును భారత రాష్ట్రపతిగా ఎన్నుకోవడం ద్వారా గిరిజన సమాజానికి ఎన్డీఏ ప్రభుత్వం అత్యున్నత గౌరవం కల్పించిందని చిన్ని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆదివాసీల పట్ల చూపుతున్న గౌరవానికి ఇది నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు, పథకాలు అందిస్తే.. చంద్రబాబు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి వేగం పుంజుకుంటోందని తెలిపారు.

### అరకు కాఫీకి ప్రపంచ గుర్తింపు

అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంలో చంద్రబాబు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని చిన్ని చెప్పారు. గిరిజన రైతుల ఉత్పత్తులకు దేశ, విదేశీ మార్కెట్లలో గుర్తింపు లభించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. అరకు కాఫీని కేంద్ర మంత్రులు, ఎంపీలు, జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులకు పరిచయం చేస్తూ గిరిజనుల శ్రమకు తగిన మార్కెట్ కల్పించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు.

భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో సుమారు 13 వేల మంది గిరిజన మహిళల థింసా నృత్య ప్రదర్శనకు ప్రపంచ స్థాయి గుర్తింపు లభించేలా ప్రోత్సహించడం ద్వారా ఆదివాసీ సంస్కృతిని ప్రపంచ వేదికపైకి తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందన్నారు.

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో డీఎస్సీ నియామకాలు చేపట్టి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని చిన్ని తెలిపారు. రిజర్వేషన్ నిబంధనల ప్రకారం ఆదివాసీ, గిరిజన యువతకు కూడా ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయన్నారు.

గిరిజన విద్యకు 29.28 శాతం నిధులు కేటాయించడం ద్వారా ప్రభుత్వం విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. విద్యే గిరిజన సమాజ అభివృద్ధికి అత్యంత శక్తివంతమైన సాధనమని, విద్యా అవకాశాలు పెరిగితే రాబోయే తరాలకు మెరుగైన భవిష్యత్తు అందుతుందని అన్నారు. విజయవాడ పార్లమెంట్ పరిధిలోని తిరువూరు నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారని చిన్ని తెలిపారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం గిరిజనుల పట్ల ముఖ్యమంత్రికి ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమన్నారు. "నగరాల అభివృద్ధి మాత్రమే అభివృద్ధి కాదు.. కొండల్లో, అడవుల్లో, మారుమూల గిరిజన గూడేల్లో నివసించే చివరి కుటుంబం వరకు అభివృద్ధి చేరినప్పుడే అది నిజమైన అభివృద్ధి" అని చిన్ని అన్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులను పరిరక్షిస్తూ విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, ఉపాధి, మౌలిక వసతులను గిరిజనుల గడపకు చేర్చడమే స్వర్ణాంధ్ర నిర్మాణంలో కీలకమని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో ఆదివాసీ, గిరిజన సమాజం అభివృద్ధి, ఆత్మగౌరవం, ఆత్మనిర్భరత వైపు మరింత ముందుకు సాగుతుందని కేశినేని చిన్ని ఆకాంక్షించారు. ఆదివాసీ అభ్యున్నతి ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, స్వర్ణాంధ్ర నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ సామినేని ఉదయభాను గారు ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ మండలి రాజేష్ గారు, మహాదేవ్ అప్పాజీ, మారుపిళ్ల రాజేష్, మైలవరపు దుర్గారావు, అజయ్ వర్మ, రామకృష్ణ, మరియు టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

## ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా కురుపాం మండలం జి.శివడ గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే శ్రీమతి తోయక జగదీశ్వరి పాల్గొనగా, జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డికి గిరిజన సంప్రదాయ పద్ధతుల్లో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అడవితల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి అక్కడ ఏర్పాటు చేసిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే, కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థులు, విద్యార్థినులు ప్రదర్శించిన సంప్రదాయ థింసా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల నృత్య ప్రదర్శనలను ఎమ్మెల్యే, కలెక్టర్ ఆసక్తిగా తిలకించి అభినందించారు. గిరిజన యువతీ యువకులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొనడంతో వేడుకల ప్రాంగణం ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ.. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు దేశ సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతీకలని అన్నారు. తరతరాలుగా వస్తున్న ఆదివాసీ కళలు, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, మౌలిక వసతులతో పాటు యువతలోని ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం




# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

## గిరిజన నేత మేడా రామకృష్ణకు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గల్లా మాధవి సన్మానం

గుంటూరు (చైతన్యరథం): నగరంలో కలెక్టర్ కార్యాలయంలోని శంకరన్ హాల్‌లో గుంటూరు జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మీరాబాయ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరిగింది. ముందుగా నాజ్ సెంటర్‌లో గిరిజన నాయకుల విగ్రహాలకు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు జిల్లా కలెక్టర్, రాజ్యసభ ఎంపీ భాష్యం రామకృష్ణ గుంటూరు ఈస్ట్ వెస్ట్ శాసనసభ్యులు అహ్మద్ నసీర్ గల్ల మాధవి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మీరా బాయ్ గిరిజన సంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీల గిరిజన నాయకులు అందరు ఐక్యంగా రాజకీయ పార్టీలకు అతీతంగా పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శంకరన్ హాల్‌లో పెమ్మసాని చంద్రశేఖర్ గల్లా మాధవి చేతుల మీదగా మెమంటో అందజేసి మేడా రామకృష్ణను ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మేడా రామకృష్ణ మాట్లాడుతూ పెద్దలు సమక్షంలో తనకు ఈ గౌరవం దక్కడం చాలా ఆనందంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక నమస్కారాలు తెలియజేశారు.

# రప్పా రప్పా జగన్‌కు రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదు

## తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు శాసన సభ్యుడు కన్నా లక్ష్మి నారాయణ



సత్తెనపల్లి (చైతన్యరథం): రాజుపాలెం మండలం బలిజేపల్లి గ్రామంలో ప్రభుత్వ రాజముద్రతో ఉన్న పాస్ పుస్తకాలను తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు శాసన సభ్యుడు కన్నా లక్ష్మి నారాయణ రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయం లాభసాటి కావాలి అన్నదాతల బతుకులు మారాలి అన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. జగన్ హయాంలో ఆరాచక, రాక్షస పాలన సాగిందన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం భూకబ్జాలకు పాల్పడిందని విరుచుకుపడ్డారు. తమ సొంత భూముల పట్టాదారు పాస్ పుస్తకాల పై జగన్ ఫోటో వద్దన్న రైతుల కోరిక మేరకు, ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. గతంలో పట్టాదారు పాసుపుస్తకం పైనే కాకుండా, సరిహద్దు రాళ్లపై కూడా జగన్ రూ.700 కోట్ల ప్రజా ధనంతో తన ఫోటో వేసుకున్నాడన్నారు. రాష్ట్రంలో అందరి ఆస్తులు ,హక్కులు తనవేనని భావించిన జగన్ పాట్టదారుపాసు పుస్తకాలపై దేశంలో ఎక్కడలేని విధంగా జగన్ పోటోలు వేయించుకున్నాడన్నారు. జగన్‌కు పిచ్చి ముదరడ వల్లే సరిహద్దు రాళ్లపై తన బొమ్మలు వేయించుకున్నాడని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో తమ ఆస్తులు తమవేమని చెప్పుకునే పరిస్థితి లేకుండా చేసే ప్రయత్నం జరిగిందన్నారు. ఆరాచక పాలనకు ప్రజలు బుద్ది చెప్పారన్నారు. అధికారంలోకి వస్తే తలలు నరుకుతం అనే వ్యాఖ్యలు సరికాదన్నారు. ప్రజాపరిపాలనకు జగన్ అనర్హుడన్నారు. అరాచక శక్తులపై ఎన్నికల కమిషనర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రప్పా రప్పా నరుకుతం అనే జగన్ మాటలకు ప్రేరణతో వైసీపీ శ్రేణులు ఆరాచకం సృష్టిస్తున్నారన్నారు. రాజుపాలెం మండలం అంచులవారిపాలెం గ్రామంలో జరిగిన 2ఏళ్ల నమ్మకం సంక్షేమం అభివృద్ధి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో కన్నా పాల్గొన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు,నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామంలో ఇరవై లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించినసీసీ రోడ్‌ను ప్రారంభించారు. విద్యార్థి విద్యార్థినీలను తల్లికి వందనం పథకం అమలవుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే కూటమి ఇచ్చిన హామీలను 90 శాతం అమలు చేసి చూపించామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింతగా అభివృద్ధి చేందుతుందన్నారు. ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్ళి గర్వంగా వారికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వరించగలుగుతున్నామన్నారు. కూటమి నాయకులు అందరూ ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న ప్రభుత్వ అధికారులు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం సరఫరాలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

## ఎమ్మెల్యే, చీఫ్ విప్ జీవీ హెచ్చరిక

వినుకొండ (చైతన్యరథం): పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేసిన, బ్లాక్ మార్కెట్కు తరలించిన, రీసైక్లింగ్ చేసిన సంబంధిత వ్యక్తులపై, రేషన్ షాపు డీలర్లపై కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. వినుకొండ నియోజకవర్గం లో లబ్ధిదారులకు ఎటువంటి అంతరాయం లేకుండా సకాలంలో నాణ్యమైన రేషన్ అందుతుందన్నారు. గతంలో కొన్ని గ్రామాల్లో రేషన్ పంపిణీ యంత్రాలు మొరాయించి బియ్యం సరఫరాలో ఆలస్యం కాగా వెంటనే సమస్యను పరిష్కరించి లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. రేషన్ సరఫరా లో ఎక్కడ అలసత్వం చోటు చేసుకున్న తన దృష్టికి రాగానే వెంటనే పరిష్కరించడం జరిగిందన్నారు. వినుకొండ నియోజకవర్గంలో ప్రతినెల సకాలంలో కార్డుదారులకు రేషన్ సరఫరా యధావిధిగా జరుగుతుందని వివరించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా పై కొందరు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని, రాజకీయ లబ్ధి కోసమే ఇటువంటి దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులకు రేషన్ ఇవ్వకుండా ఇచ్చినట్లుగా యంత్రాల్లో వేలిముద్రలు వేయించుకొని బియ్యం ఇవ్వకుండా దౌర్జన్యం చేయటం జరిగిందన్నారు. వైసిపి హయాంలో జరిగిన అవినీతి అక్రమాలు జరగకుండా కూటమి ప్రభుత్వం పౌరసరఫరాలను పకడ్బందీగా నిర్వహించి రేషన్ సరఫరా పారదర్శకంగా జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. రేషన్ పంపిణీలో ఎటువంటి అక్రమాలు జరగకుండా నిరోధించడానికి నిరంతరం కూటమి ప్రభుత్వం తనిఖీలు చేయిస్తుందని వివరించారు. వినుకొండ నియోజకవర్గంలో రేషన్ ఇవ్వకపోతే ప్రజలు నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని చీఫ్ విప్ కోరారు. రేషన్ సాఫరాలో అక్రమాలకు పాల్పడితే డీలర్ షిప్ లో తొలగించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. రాజకీయ లబ్ధి కోసం కొందరు సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.




# సిరిపురం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

## 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన

తాడికొండ (చైతన్యరథం): మేడికొండూరు మండలం సిరిపురం గ్రామంలో విద్యుత్ సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్‌శంకుస్థాపన చేశారు. అనంతరం అన్న నందమూరి తారక రామారావువిగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు డోర్ టూ డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సంక్షేమాభివృద్ధితో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత






నెల్లూరు (చైతన్యరథం): రెండేళ్ల అభివృద్ధి, కూటమి ప్రభుత్వ సుపరిపాలనపై ప్రజలు ప్రగాఢ విశ్వాసం ఉంచారని, ఆ నమ్మకాన్ని మరింత నిలబెట్టుకునేలా రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ సరికొత్త విజయాలకు చిహ్నంగా నూతన హంగులతో ముస్తాబైన నెల్లూరు సంతపేటలోని ఆనం క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఆనం ఆధ్వర్యంలో తొలిసారిగా ఉమ్మడి నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందు నందమూరి తారక రామారావు విగ్రహానికి ప్రజా ప్రతినిధులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. సమావేశంలో జిల్లాలో పార్టీ పరిస్థితి, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పెండింగ్ పనులు, సాగునీరు, తాగునీరు, భవిష్యత్‌లో సుపరిపాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడం, పార్టీ పరంగా ఎదురవుతున్న సమస్యలను అధిగమించి పార్టీని మరింత బలోపేతం చేయడం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశానికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి తదితరులు హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతం, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రజా ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు అందించిన సూచనలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తున్నట్లు చెప్పారు. రెండేళ్ల అభివృద్ధి, ప్రభుత్వ సుపరిపాలనపై ప్రజలు ప్రగాఢ విశ్వాసం ఉంచారని, ఆ నమ్మకాన్ని మరింత నిలబెట్టుకునేందుకు రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేయాలని నిర్ణయించినట్లు మంత్రి వివరించారు. టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పనులు, భవిష్యత్తులో సాగునీరు, తాగునీటిని ఏ విధంగా సమకూర్చాలి, ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కూడా సమీక్షించినట్లు చెప్పారు. పార్టీ పరంగా నియోజకవర్గాల వారీగా సభ్యత్వ నమోదు, నూతన కమిటీల నిర్మాణం జరుగుతోందని, ఇప్పటికే 90 శాతానికి పైగా ప్రగతి సాధించామని బీద రవిచంద్ర తెలిపారు. మిగిలిన ప్రక్రియను కూడా త్వరలో పూర్తి చేసి పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాల వారీగా, మండలాల వారీగా మోటార్ బైక్ యాత్రలు నిర్వహించి పార్టీ శ్రేణులతో మరింత సమన్వయం సాధించేలా కార్యాచరణ రూపొందించినట్లు వెల్లడించారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనపై బీద రవిచంద్ర తీవ్ర విమర్శలు చేశారు. గత ఐదేళ్లలో జిల్లాకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదని, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. జిల్లాలో ఉన్న వనరులు, పరిశ్రమలను కాపాడుకోవడంలో కూడా అప్పటి ప్రభుత్వం విఫలమైందన్నారు. రాయలసీమ కెనాల్, రామాయపట్నం పోర్టు వంటి అంశాల్లో ప్రతిపాదనలు చేయడం తప్ప ఆచరణలో అభివృద్ధి కనిపించలేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో ప్రజా ప్రయోజనాల కంటే స్వప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చారని బీద రవిచంద్ర ఆరోపించారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో జిల్లా అభివృద్ధికి పునాదులు వేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో టీడీపీ ఆధ్వర్యంలో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు. పార్టీ జోనల్ కోఆర్డినేటర్, గోపాలపురం ఎమ్మెల్యే వెంకటరాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి, టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పార్టీ నాయకులతో క్షేత్రస్థాయి అంశాలపై చర్చించి పార్టీ కార్యక్రమాలు, కూటమి ప్రభుత్వ పరిపాలనపై దిశానిర్దేశం చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యత ఇస్తూ ప్రజల విశ్వాసాన్ని చూరగొందన్నారు. నారా లోకేష్ నాయకత్వంలో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని వెంకటరాజు తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాధ్యత తీసుకుని 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ చేపట్టారని చెప్పారు. మెగా డీఎస్సీ ద్వారా వేలాది నిరుద్యోగ యువత కలలు సాకారం కానున్నాయని, అనేక కుటుంబాల భవిష్యత్తు మారబోతోందని వెంకటరాజు అన్నారు. గతంలో నిరుద్యోగుల ఆశలను దెబ్బతీసిన వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పుడు డీఎస్సీ పేరుతో ఆందోళనలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతం, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంపై సమావేశంలో నాయకులు పలు సూచనలు చేశారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేయాలని నిర్ణయించారు. తెలుగుదేశం పార్టీ సరికొత్త విజయాలకు చిహ్నంగా నూతన హంగులతో ముస్తాబైన ఆనం క్యాంప్ కార్యాలయంలో తొలిసారిగా జిల్లా పార్టీ సమావేశం నిర్వహించారు. తొలుత నందమూరి తారక రామారావు విగ్రహానికి ప్రజా ప్రతినిధులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

# వైసీపీ నిరసనల్లో గోవింద నామాల అపహాస్యం

## డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఎద్దేవా



నెల్లూరు (చైతన్యరథం): వైఎస్ఆర్‌సీపీ నేతలు నిరుద్యోగుల పేరుతో ఆడుతున్న రాజకీయ నాటకాలను, వారి దొంగ దీక్షలను డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఎండగట్టారు. నెల్లూరులోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన ఆయన, మెగా డిఎస్‌సి ద్వారా అత్యంత పారదర్శకంగా 16,347 ఉద్యోగాలను భర్తీ చేసినందుకు ఓర్వలేక వైఎస్ఆర్‌సీపీ తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన మెగా డిఎస్‌సి ఎంపిక విధానంపై విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు, ఉన్నతాధికారులు స్పష్టత ఇచ్చినప్పటికీ వైఎస్ఆర్‌సిపి దుష్ప్రచారం చేస్తోందని డిప్యూటీ మేయర్ ఆరోపించారు. వీఆర్ కాలేజ్ సెంటర్ వద్ద చేపట్టిన నిరసనల్లో డిఎస్‌సి అభ్యర్థుల పేరిట జింజి విద్యార్థులను కూర్చోబెట్టి దొంగ దీక్షలు చేయించడమే కాకుండా, పవిత్రమైన వెంకటేశ్వర స్వామి గోవింద నామాలను అపహాస్యం చేస్తూ పాటలు పాడి హిందూ మనోభావాలను దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షి పేపర్ ద్వారా కల్పిత వార్తలు రాయిస్తూ ప్రజలను పక్కదోవ పట్టించే కుట్రలు చేస్తున్నారని, 20 లక్షల ఉద్యోగాల కల్పన కోసం ప్రభుత్వం కష్టపడుతుంటే వైఎస్ఆర్‌సీపీ అడ్డుపడుతోందని విమర్శించారు. భగవంతుడితో, నిరుద్యోగులతో ఆడుకుంటున్న వైఎస్ఆర్‌సిపికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు.

# దివ్యాంగులకు త్రిచక్ర మోటారు వాహనాల పంపిణీ

## పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, సహాయక సంస్థ ద్వారా శారీరక వైకల్యం కలిగిన అర్హులైన 8 మంది దివ్యాంగులకు 9.60 లక్షల రూపాయల విలువ గల రెట్రో ఫిట్టింగ్ చేసిన మూడు చక్రాలు మోటార్ వాహనాలను లబ్ధిదారులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వం ద్వారా విభిన్న ప్రతిభావంతులకు దినచర్యలు సులభతరం చేసేందుకు, సమాజంలో పూర్తిగా మమేకమవుతూ స్వయం ఉపాధి చేసుకొనుటకు వీలు కల్పించడం కోసం ప్రతిష్ఠాత్మకంగా ఈ మోటర్ ద్విచక్ర వాహనాలను పంపిణీ జరిగిందని కోటంరెడ్డి తెలిపారు. పై కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జ్ దాట్ల చక్రవర్తన్ రెడ్డి, 25వ డివిజన్ కార్పొరేటర్ బద్దెపూడి నరసింహగిరి, 33వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు కరణం హజరత్ నాయుడు, 2వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు మేకల అనిల్, 25వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు శేషు యాదవ్ , టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు నాయుడు, వేణు నాయుడు, బత్తల కృష్ణ, మురళి నాయుడు, దొడ్డక రమేష్, హుస్సేన్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను రెచ్చగొడతున్న వైసీపీ మూకలు

## ఏపీ బెస్త సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బెస్త రామాంజనేయులు




ఆదోని (చైతన్యరథం): మెగా డీఎస్సీపై బహిరంగ చర్చకు వెళ్తున్న కూటమి ఎమ్మెల్యే పార్థసారధిని అడ్డుకోవడం సిగ్గు చేటు అని ఏపీ బెస్త సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బెస్త రామాంజనేయులు ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వయోవృద్ధులు, రాజకీయ నిరుద్యోగులతో వైసీపీ నిరసనలు చేయిస్తోందన్నారు. మెగా డీఎస్సీ సక్రమంగా జరిగిందని ఉపాధ్యాయులే చెబుతున్నారని వెల్లడించారు. నిరుద్యోగుల మీద వైసీపీ హయాంలో కేసులు ఎందుకు పెట్టారని నిలదీశారు. టీచర్ పోస్టులు ఖాళీగా ఎక్కడ ఉన్నాయని వైసీపీ నేతలు అబద్ధాలు చెప్పారన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ నిలుపుదల కోసం వైసీపీ కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. నిరుద్యోగుల సమస్యలు విన్నారు కాబట్టే ప్రతి సంవత్సరం డీఎస్సీ ఇచ్చి తీరుతామన్నారు. వైసిపి హయాంలో నిరుద్యోగులు మనోవేదనకు గురయ్యారన్నారు. కూటమి ప్రభుత్వంలో నిరుద్యోగులు గుండెపై చేయివేసుకుని ప్రశాంతంగా నిద్రపోతున్నారని వెల్లడించారు. నిరుద్యోగులను రెచ్చగొట్టేందుకు వైసీపీ కుట్ర చేస్తోందన్నారు. కేసులు ఎందుకు వేశారని వైఎస్ జగన్ ను నిరుద్యోగులు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. రాబోయే డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఆపేందుకు రకరకాలుగా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మెగా డిఎస్సిపై సీబీఐ విచారణకు వైసీపీ డిమాండ్ హాస్యాస్పదమన్నారు. సీబీఐ మీదే కేసులు పెట్టిన ఘనత వైసిపికే సాధ్యమన్నారు. వైఎస్ వివేకానందరెడ్డి కేసులో కూడా సీబీఐని ఎందుకు పిలవడం లేదని నిలదీశారు. డిఎస్సిపై ఆడియో లీక్ చేస్తోంది వైసిపి నేతలేనని వెల్లడించారు.



## పెద్ద దర్గా గంధం, ఉరుసు మహోత్సవానికి ఆహ్వానం

రాయచోటి (చైతన్యరథం): కడప ఆమీన్ పీర్ పెద్ద దర్గా గంధం ఉరుసు మహోత్సవాలకు రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్‌కు ఆహ్వానం అందజేశారు. రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం కడప ఆమీన్ పీర్ దర్గా పీఠాధిపతుల శిష్య బృందం, ముస్లిం సోదరులు ప్రసాద్ బాబు గారిని మర్యాదపూర్వకంగా కలిసి, గంధం, ఉరుసు మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 13, 14 తేదీల్లో నిర్వహించనున్న ఈ పవిత్ర గంధం, ఉరుసు మహోత్సవానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దర్గా పీఠాధిపతుల తరఫున ముస్లిం సోదరులు ప్రసాద్ బాబును ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ, కడప ఆమీన్ పీర్ పెద్ద దర్గా గంధం, ఉరుసు మహోత్సవం సోదరభావం, ఆధ్యాత్మికత, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవం, స్నేహభావంతో కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు.



శ్రీ శ్రీ శ్రీ రాచూరి పెద్దమ్మ తల్లి కొలుపుల కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యుడు ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# బాలినేనీ.. మీ పద్ధతి బాలేదు!

## ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్ రావు ధ్వజం



ఒంగోలు (చైతన్యరథం): శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ బాలినేని ఒంగోలుకి అమావాస్యకు ఒక సారి వస్తాడున్నారు. కూటమిలో ఉన్నాడని మేము సైలెంట్ గా ఏమి మాట్లాడకుండా ఉంటున్నామన్నారు. నామీద బాలినేని అనుచరుడు బొమ్మినేని మురళి అనే వాడు అబద్దాలు రాసి లెటర్స్ విజయవాడ పోస్ట్ చేసాడన్నారు. పోలీసుల విచారణలో బాలినేని అనుచరుడు చేసినట్టు తేలిందన్నారు. అలాంటి నా మీద తప్పుడు ఆరోపణలు చేసినప్పుడు చర్యలు తీసుకోకుండా ఏలా వుంటారని జనార్ధన్ నిలదీశారు. గత 5 సం'రాలలో బాలినేని చేసిన తప్పులు కరపత్రాలు వేస్తే పుస్తకాలు సరిపోవన్నారు. బాలినేని కావాలని పోలీసులను టార్గెట్ చేశాడన్నారు. మాపై గత వైసీపీ ప్రభుత్వంలో 79 కేసులు పెట్టించాడన్నారు. జనసేన లోకి వెళ్లకుండా వుండి వుంటే అతని పాపాలకు జైలు కి వెళ్లి వుండేవాడన్నారు. పార్టీ మారాడు కాబట్టి సరిపోయింది...వయస్సు పెరిగిందో.ఫ్రస్ట్రేషనో...కొడుక్కు జనసేన పార్టీలో పదవి రాదనో బాలినేని మాట్లాడుతున్నాడన్నారు. బాలినేని కొడుకు ప్రణీత్ చదువుకునే పిల్లలకి గంజాయి అలవాటు చేశాడన్నారు. గత ప్రభుత్వంలో రౌడీయిజం చేసినట్టు కూటమి ప్రభుత్వంలో చెయ్యాలంటే కుదరదని హెచ్చరించారు. ఐదుసార్లు గెలిచామన్నది కాదు...ఎలా మాట్లాడుతున్నామో తెలియాలన్నారు. జనసేన పార్టీని అడ్డంపెట్టుకుని వైసీపీ నాయకులకు బాలినేని పని చేస్తున్నాడని ఆరోపించారు. నీవు జనసేన లోకి వచ్చి వైసీపీ వాళ్ళకి పని చేస్తున్నావ్. కూటమిలో విభేదాలు సృష్టించేందుకు బాలినేని మాట్లాడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంగోలులోనే ఉండమని బాలినేని కి వెయ్యి సార్లు చెప్పా..రెండు నెలలకి ఒకసారి వచ్చి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడన్నారు. బాలినేని ఇష్టం వచ్చినట్టు బురదచల్లిపోతే చూస్తూ ఊరుకోలేమన్నారు. గత ప్రభుత్వంలో ఒంగోలులో బార్ షాపులు సిండికేట్ చేసి బాలినేని, ఆయన కొడుకు కోట్లు వసూలు చేశారని ఆరోపించారు బాలినేని చేసిన అక్రమాలపై కాణిపాకంలో ఒట్టు వేసేందుకు వస్తా... బాలినేని వస్తాడా..? నేను ఏం చేస్తానో తెలుసు కాబట్టే... ఒంగోలు ప్రజలు 34 వేలు మెజారిటీ ఇచ్చారు. తలకిందులుగా తపస్సు చేసినా బాలినేని కి ఆ మెజారిటీ రాదు. బాలినేని కి ఐదు సార్లు ఓట్లు ఎలా వేశారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. బాలినేని వియ్యంకుడు విల్లాల్లో ప్రభుత్వ భూమి ఉంది...దాన్ని వెంగముక్కలపాలెం ప్రజలకు కమ్యూనిటీ హాల్ కి ఇస్తాం అన్ని మీడియా ముందు ప్రకటించాడు. నా మీద ఆరోపణలు చేసిన బాలినేని దానికి సాక్షంఐనా వ్యక్తులు పావులూరి నాగేశ్వరరావు బుడే సాహెబ్ కొడుకు గౌష్ భాష మీడియా ముందుకు వచ్చారు. వాళ్ళు మేము ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు అన్ని చెబితున్నారు నీవు చెప్పే అబద్దాలకు అడ్డు అదుపు లేకుండా మాట్లాడుతున్నావు జాగ్రత్త అన్ని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ సీతారామయ్య, రాచగండ్ల వెంకట్రావు, నగర పార్టీ అధ్యక్షులు బండారు మేదన్, సింగరాజు రాంబాబు, కొల్లా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు నియోజకవర్గ కార్యకర్తలతో తన క్యాంప్ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ కార్యక్రమాలు స్థానిక సమస్యలపై కార్యకర్తలతో ఆయన విస్తృతంగా చర్చించారు.

# సమస్యలను స్పృశించేలా రచనలు ఉండాలి

- ప్రజల జీవన విధానానికి అద్దం పట్టాలి
- కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చంద్రశేఖర్‌రెడ్డి
- "తెలుగు సాహిత్య విమర్శ నాడు-నేడు"పై ప్రసంగం



**టెక్సాస్:** మన భాష, సాహిత్యం, సంస్కృతి పరిరక్షణ ప్రధాన ధ్యేయంగా డల్లాస్ ఫోర్ట్ వర్త్, టెక్సాస్, ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం, టాంటెక్స్' "నెల నెల తెలుగు వెన్నెల", తెలుగు సాహిత్య వేదికగా 228వ సాహిత్య సదస్సు ఆదివారం "లూయిస్ విల్" టెక్సాస్ సమావేశ మందిరం వేదికగా ఘనంగా జరిగింది. "తెలుగు సాహిత్య విమర్శ నాడు నేడు" అంశంపై ముఖ్యఅతిథి రాచపాలెం చంద్రశేఖరరెడ్డి, మరో ముఖ్యఅతిథి డాక్టర్ ముప్పవరపు సింహాచల శాస్త్రి



'హరికథా పితామహ' 'అజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు' అంశంపై చేసిన ప్రసంగాలు సాహితీ ప్రియులను విశేషంగా ఆలరించాయి. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత రాచపాలెం చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ సమాజం, సాహిత్యం, సాహిత్య విమర్శ ఈ మూడింటి మధ్య విడదీయరాని బంధ మున్నదని పేర్కొన్నారు. కథలలో నాటకీయత కన్నా సజీవ చిత్రణ గొప్పగా కనబడాలన్నది తన అభిప్రాయమన్నారు. నిత్య జీవితంలో ప్రతిఒక్కరికి ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు కళ్ల ముందు కదలాడే విధంగా రచనలు ఉండాలని ఆకాంక్షించారు. సాహిత్యాన్ని సమాజ మార్పునకు, ప్రజల జీవన విధానానికి అద్దంపట్టే సాధనంగా భావించాలని కోరారు. రాయలసీమ సాహిత్యోద్యమాలు, కరువు, ఫ్యాక్షనిజం, వర్తమాన రాజకీయాలు వంటి నిర్దిష్ట సమస్యలతో కూడిన సీమ చరిత్రను, అక్కడి బతుకు చిత్రాన్ని తన విమర్శలో ప్రత్యేకంగా వెలుగులోకి తెచ్చిన వైనాన్ని కూలంకషంగా చర్చించారు. సాహిత్య విమర్శకు తొలి ఆనవాళ్లు 1829 నుంచి 1950 వరదు ఒక దశను చేరుకున్నట్లు చెప్పిన ఆయన తెలుగు సాహిత్య విమర్శ చరిత్ర వివిధ దశల్లో ఎలా పరిణామం జరిగిందో సంక్షిప్తంగా వివరించారు. ప్రాంతీయ అస్తిత్వ వాదన మొదలుకుని ఆధునిక సాహిత్యంతో వచ్చిన స్త్రీవాద, దళితవాద సాహిత్యం వాటిపై విమర్శల తీరు తెన్నులను వివరించారు.

**విజయనగర ఖ్యాతిని చాటారు**

మరో ముఖ్యఅతిథి డాక్టర్ ముప్పవరపు వేంకట సింహాచల శాస్త్రి మాట్లాడుతూ హరికథా గానంతో విజయనగర ఖ్యాతిని యావత్ ప్రపంచానికి తెలియజేసిన కీర్తిశేషులు అదిభట్ల నారాయణదాసు చిరస్మరణీయులని పేర్కొన్నారు. భవిత్వం, సంగీతం, నాట్యం అనే మూడు రంగాల లోనూ ప్రతిభను జోడించి తయారు చేసుకున్న హరికథ కళన అత్యున్నత శిఖరాలను తీసుకుపోయాడని వివరించారు. ఋగ్వేదాన్ని స్వరసహితంగా అచ్చ తెనుగులోనికి అను వదించి వేదంలోని విజ్ఞానాన్ని, మంత్రమహిమని తెలుగు వారికి తెలిపిన నారాయణదాసు ఆంగ్ల షేక్‌స్పియర్ నాటక రంగంలోని ఘట్టములను హృద్యంగా మనభాషలోకి అనువదించారని తెలిపారు. పండముఖి, షణ్ముకి వంటి అసాధ్యమైన తాళములలో రచనలు చేసి గానం చేసిన 'ఆట పాట మాట మీటల మేటి'గా ప్రసిద్ధిచెందినట్లు తెలిపారు. జానకీశపథము, రుక్మిణీ కళ్యాణం, గజేంద్ర మోక్షం, ప్రహ్లాద చరిత్ర, ధ్రువోపాఖ్యానం, మార్కండేయోపాఖ్యానం, భీష్మచరిత్రము, సావిత్రీచరిత్రము, యదార్ధ రామాయణం మొదలైన హరికథలనూ, శ్రీరామచంద్ర శతకం, కాశీ శతకం వంటి శతకములను, ఉమర్ ఖయాం, బాటసారి వంటి కావ్యాలను, జగజ్జ్యోతియను వేదాంత గ్రంథంను, తారకమను శృంగార ప్రబంధమును, నవరస తరంగణి అను సంగీత శాస్త్ర గ్రంథంను, యదార్ధ రామాయణం, హనుమత్సం దేశమును రచించిన నారాయణదాసు గొప్ప బహుముఖ ప్రజ్ఞాశాలి అని ప్రశంసించారు.

**ముఖ్యఅతిథులకు జ్ఞాపికతో సన్మానం**

సాహితీ సదస్సును అద్యంతం తిలకించిన డాక్టర్ తోటకూర ప్రసాద్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, సుబ్రహ్మణ్యం జొన్నలగడ, డాక్టర్ బల్లూరి ఉమాదేవి, డాక్టర్ నరసింహారెడ్డి దారిమిండి, సతీష్ బండారు, జయదేవ్ మెట్టుపల్లి, వెంకట్ కొత్తూరు, మద్దుకూరి చంద్ర హాస్, సురేష్, అనంత్ మల్లవరపు, కమలాకర్ దేవరకొండ, రాజారెడ్డి, లెనిన్ వేముల, ఆర్.జె.శ్రీనివాసులు, గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్, గోవర్ధనరావు నిడిగంటి, ఆచార్య అయ్యల సోమయాజులు, నవీన్ గోదావర్తి, విజయలక్ష్మి కందిబండ మొదలైన సాహితీ ప్రియులు అతిథులను అభినందిస్తూ తమ స్పందనలను తెలియజేశారు. అనంతరం ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం టాంటెక్స్ ప్రస్తుత అధ్యకుడు మాధవి శోకిరెడ్డి తరపున సంస్థ ఉత్తరాధ్యకులు ఉదయ్‌కిరణ్ నిడిగంటి, సంస్థ సమన్వయకర్త దయాకర్ మాడ, డాక్టర్ ప్రసాద్ తోటకూర, డాక్టర్ శ్రీనివాసరెడ్డి వంద అనేకమంది సాహితీ ప్రియుల సమక్షంలో ముఖ్యఅతిథులను టాంటెక్స్ సంస్థ సమర్పించిన సన్మాన పత్ర జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.

**సాహితీ సదస్సు విజయవంతం**

డాక్టర్ ప్రసాద్ తోటకూర, డాక్టర్ నరసింహారెడ్డి ఊరిమిండి, శ్రీ సుబ్రహ్మణ్యం జొన్నలగడ్డ, డాక్టర్ ఇస్మాయిల్ పెనుకొండ, అనంత్ మల్లవరపు, సతీష్ బండారు, చిన్నసత్యం వీర్నపు వంటి సంస్థ పూర్వ అధ్యక్షులతో పాటు డాక్టర్ శ్రీనివాసరెడ్డి, చంద్రహాస్ మద్దుకూరి, రాజారెడ్డి, శ్రీనివాస్ రాజు, లెనిన్ బండ, లెనిన్ వేముల, కిరణ్మయి గుంట, డాక్టర్ బల్లూరి ఉమాదేవి, విజయలక్ష్మి కందిబండ, గోవర్ధనరావు నిడిగంటి, గుత్తా హరి, ఎస్.రమణి, లలిత, పవన్, కె.ఎ.మూర్తి, కేవీ ఫణిరాజకుమార్, ప్రకాష్ తిమ్మనాపురం వంటి అనేకమంది సాహితీ ప్రియులు పాల్గొనడంతో సదస్సు విజయవంతమైంది. నేటి కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం టాంటెక్స్ ప్రస్తుత అధ్యక్షుడు మాధవి లోకిరెడ్డి, సంస్థ ఉత్తరాధ్యకుడు ఉదయ్‌కిరణ్ నీడిగంటి, సమన్వయకర్త దయాకర్ మాడ, సంస్థ పాలక మండలి, అధికార సభ్యులను అభినందించారు.

# ప్రవాసాంధ్రుల సంక్షేమానికి ఏపీఎన్నార్టీ కృషి

## డైరెక్టర్ అక్కిలి నాగేంద్రబాబు


**రాజంపేట:** ప్రవాసాంధ్రుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ఏపీఎన్ఆర్టీ నిరంతరం కృషిచేస్తోందని ఏపీ ఎన్ఆర్టీ డైరెక్టర్-ఆపరేషన్స్ సర్వీసెస్ నాగేంద్రబాబు అక్కిలి తెలిపారు. అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబును ఆదివారం అడ్వకేట్ కొమ్మినేని వెంకటసుబ్బయ్యతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. అన్నమయ్య జిల్లా పరిధిలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన గల్ఫ్ ప్రవాసాంధ్రులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, విదేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ప్రవాసాంధ్రుల సమస్యలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం-ఏపీఎన్ఆర్టీ సమన్వయంతో సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

**ఏపీఎన్ఆర్టీ సేవలపై అవగాహన సదస్సులు**

ప్రవాసాంధ్రుల ఫిర్యాదుల పరిష్కారం, వలస వనరుల కేంద్రం, మృత దేహాల స్వదేశానికి తరలింపు సహాయం, పాస్‌పోర్ట్/ కాన్సులర్ సేవలు, ప్రవాసాంధ్ర భరోసా బీమా, ఎన్ఆర్ఐ పోలీస్, న్యాయ సహాయం, అత్యవసర సహాయ సేవలు, దేవాలయ సేవలు, ఏపీఎన్ఆర్టీ సభ్యత్వం, ఇతర ప్రవాసాంధ్ర సేవల గురించి చర్చించారు. ఈ సేవలపై ప్రవాసాంధ్రులు, వారి కుటుంబసభ్యులకు అవగాహన కల్పించేందుకు అన్నమయ్య జిల్లా పరిధిలోని వివిధ నియోజకవర్గాల్లో సదస్సులు నిర్వహించాలని కూడా నిర్ణయించారు.



# గ్లోబల్ ఎన్ఆర్ఐ టీడీపీ చీఫ్ రాజా కుమారుడి వివాహానికి లోకేష్



**అమెరికా:** గ్లోబల్ ఎన్ఆర్ఐ టీడీపీ చీఫ్ డాక్టర్ రాజా కుమారుడి వివాహం అమెరికాలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. లోకేష్ దంపతులు హాజరుకావడంతో రాజా కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. తమ ఆహ్వానాన్ని మన్నించి బిజీ షెడ్యూల్‌లోనూ ప్రత్యేకంగా సమయం కేటాయించి అమెరికా వచ్చి వివాహ వేడుకలో పాల్గొన్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఒహాయోలో రోడ్డు ప్రమాదంలో తెలుగు విద్యార్థి దుర్మరణం

**అమెరికా:** అమెరికాలో రోడ్డు ప్రమాదంలో మరో తెలుగు విద్యార్థి ప్రాణాలు కోల్పోయారు.



ఒహాయో రాష్ట్రంలోని క్లీవ్‌లాండ్‌లో నివసిస్తున్న దిలీప్‌కుమార్ బుంగటావుల కారు ప్రమాదంలో చనిపోయారు. ఎదురుగా వేగంగా వచ్చిన ఓ పికప్ ట్రక్కు దిలీప్ ప్రయాణిస్తున్న కారును ఢీకొట్టింది. దిలీప్ స్వస్థలం తిరుపతి జిల్లా చిట్వేల్ మండలం జెట్టివారిపాలెం. వీరిది వ్యవసాయ కుటుంబం. కొన్నేళ్ల క్రితం అమెరికా వెళ్లిన దిలీప్ కెంట్ స్టేట్ యూనివర్సిటీలో చదువుతున్నారు. ఈ ప్రమాదంపై న్యూయార్క్‌లోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. దిలీప్ అకాల మరణంపై తీవ్ర విచారం వ్యక్తం చేయడంతో పాటు క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి తోడుగా ఉంటామని తెలిపింది. దిలీప్ కుటుంబీకులతో సంప్రదింపులు జరుపుతున్నామని, న్యూయార్క్‌లోని కాన్సులర్ కార్యాలయం వారికి అవసరమైన సాయం అందిస్తోందని వెల్లడించింది.

# ఏపీఎన్నార్టీ యూకే కోఆర్డినేటర్ రవితేజకు సత్కారం

**యూకే:** ఏపీఎన్ఆర్టీ యూకే కోఆర్డినేటర్‌గా నియమితులైన లింగ రవితేజను కోవెంట్రీ తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. యూకేలోని ప్రవాసాంధ్రుల సంక్షేమానికి, పార్టీ బలోపేతానికి శాయశక్తులా పనిచేస్తానని చెప్పారు. ఎన్ఆర్ఐల సంక్షేమం కోసం ఏపీఎన్ఆర్టీ అమలు చేస్తున్న ఇన్సూరెన్స్ వంటి కార్యక్రమాలను ప్రవాసాంధ్రులు వినియోగించుకునేలా చైతన్యపరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత సభ్యులు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.



## అమెరికాలో రోడ్డు ప్రమాదం ఏపీ విద్యార్థి మృతి

అమెరికాలో రోడ్డు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థి ప్రాణాలు కోల్పోయారు. ఒహాయో రాష్ట్రంలోని క్లీవ్‌ల్యాండ్లో నివసిస్తున్న దిలీప్‌కుమార్ బుంగటావుల.. కారు ప్రమాదంలో చనిపోయారు. దిలీప్ ప్రయాణిస్తున్న కారును ఎదురుగావేగంగా వచ్చిన ఓ పికప్ ట్రక్కు ఢీకొట్టడంతో జరిగిన ప్రమాదంలో



అతడు మృతిచెందారు. దిలీప్ స్వస్థలం తిరుపతిజిల్లా చిట్వేల్ మండలం జెట్టివారిపాలెం. వీరిది వ్యవసాయ కుటుంబం. కొన్నేళ్ల క్రితం అమెరికా వెళ్లిన దిలీప్ కెంట్ స్టేట్ యూనివర్సిటీలో చదువుతున్నారు. ఈ ప్రమాదంపై న్యూయార్క్ ని భారతరాయబార కార్యాలయం స్పందించింది. దిలీప్ అకాల మరణంపై తీవ్రవిచారం వ్యక్తం చేయడంతోపాటు క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి తోడుగా ఉంటామని తెలిపింది. దిలీప్ కుటుంబీకులతో సంప్రదింపులు జరుపుతున్నామని, న్యూయార్క్ లోని కాన్సులర్ కార్యాలయం అవసరమైన సాయం అందిస్తోందని వెల్లడించింది.

## బాలిక హత్యాచార నిందితుడు ఎన్‌కౌంటర్‌లో మృతి

12 ఏళ్ల బాలికను అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో నిందితుడు పోలీసుల ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. ఉత్తరప్రదేశ్‌లోని బులందషహార్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుడు చోలా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫతేపూర్ జదౌన్‌కు చెందిన మోనుగా పోలీసులు గుర్తించారు. అధికారుల వివరాల ప్రకారం..స్థానిక గులాథీ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చారు. వారిని ఆపేందుకు ప్రయత్నించగా విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ క్రమంలో పోలీసులు ఎదురుకాల్పులు జరపడంతో మోను తీవ్రంగా గాయపడ్డాడు. ద్విచక్రవాహనంపై ఉన్న రెండో వ్యక్తి అప్రమత్తమై అక్కడి నుంచి పరారయ్యాడు. గాయాలతో ఉన్న మోనును వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాల్పుల్లో ఎస్ఐ సందీప్‌కుమార్, కానిస్టేబుల్ నరేంద్రకుమార్ గాయపడ్డారు. ఆగస్టు 1న జరిగిన బాలిక అత్యాచారం, హత్య కేసులో మోను ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఇటీవలే అతడి ఆచూకీ కోసం డీఐజీ రూ.50 వేల రివార్డు ప్రకటించారు. పరారైన నిందితుడి కోసం పోలీసులు గాలింపు కొనసాగిస్తుండగా ఈ ఘటన జరిగింది.

### రష్యా నుంచి భారత్‌కు

## కొత్త రవాణా మార్గం?

రష్యా నుంచి భారత్‌కు కొత్త రవాణా మార్గం ఏర్పాటును ఆ దేశం పరిశీలిస్తోంది. భారత్‌తో రవాణా సదుపాయం కోసం నేరుగా రైలు మార్గాన్ని నిర్మించే ఆలోచనను రష్యా ప్రతిపాదించింది. బాస్పోరస్, హర్మజ్ జలసంధి మార్గాల్లో ఎదురవుతున్న రవాణా ప్రమాదాలు, భద్రతా సవాళ్లను అధిగమించేందుకు రష్యా డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ మారత్ ఖుస్నుల్లిన్ ఈ ప్రతిపాదనను తెచ్చారు. హిందూ మహాసముద్రానికి రైలు మార్గాన్ని కూడా అన్వేషించాలి.. బోస్ఫరస్, హోర్ముజ్ జలసంధికి సంబంధించిన ప్రమాదాల కారణంగా తుర్క్‌మెనిస్థాన్, ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ గుండా ప్రత్యామ్నాయ మార్గాలు అవసరం కావచ్చు.. భారతదేశానికి ప్రవేశం కల్పించే ఏ మార్గమైనా ఆమోదయోగ్యమే.. అని ఖుస్నుల్లిన్ చెప్పినట్లు రష్యాకు చెందిన వార్తా సంస్థ పేర్కొంది. ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చితే రష్యా – భారతదేశాల మధ్య మల్టీ-మోడల్ మార్గం ద్వారా రైలు సరుకు రవాణా సాధ్యమవుతుంది. అంతర్జాతీయ కారిడార్లతో పాటు రష్యా దేశీయ నిర్మాణ రంగానికి దీర్ఘకాలిక ఆర్థిక చేయూత అవసరమని ఖుస్నుల్లిన్ ఈ సందర్భంగా చెప్పారు. ఈ రంగం ఏటా అదనంగా ఒక ట్రిలియన్ రూబుళ్లను సద్వినియోగం చేసుకోగలదన్నారు.

ఈ కారిడార్‌లో రష్యా నుంచి రైలులో ఇరాన్/పాకిస్థాన్ ఓడరేవు వరకు వచ్చి, అక్కడి నుంచి ఓడల ద్వారా (సముద్ర మార్గంలో) భారత రేవులకు సరుకులు చేరుతాయి. దీని సాధ్యాసాధ్యాలను అన్వేషిస్తున్నట్టు రష్యా ప్రభుత్వం తెలిపింది.

# మమతా బెనర్జీ కారుపై దాడి

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి చేదు అనుభవం ఎదురైంది. ఉత్తర 24 పరగణాల జిల్లా హాలిసహర్‌లో ఆదివారం ఓ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన ఆమెపై దాడి జరిగింది. టీఎంసీ అధినేత్రి కారును గుర్తుతెలియని కొంతమంది వ్యక్తులు ఒక్కసారిగా చుట్టుముట్టారు. ఇటుకలు, రాళ్లు, బురదతో దాడికి తెగబడ్డారు. పోలీసులు రక్షణ కల్పిస్తున్నప్పటికీ వారిని దాటుకుంటూ వెళ్లి మరీ దాడి చేశారు.

బిర్జూ అనే టీఎంసీ కార్యకర్తను ఇటీవల పోలీసులు అరెస్టు చేశారు. పోలీసు కస్టడీలో ఉన్న సమయంలోనే ఆయన మృతి చెందారు. తన భర్తను లాకప్‌లో కొట్టడం వల్లే ప్రాణాలు కోల్పోయాడని ఆయన భార్య ఆరోపించారు. ఈ క్రమంలోనే బిర్జూ కుటుంబాన్ని పరామర్శించేందుకు మమత బయల్దేరారు. ఆమె వెంట ఎంపీలు కల్యాణ్ బెనర్జీ, డోలా సేన్ ఉన్నారు. మార్గమధ్యంలో నిరసనకారులు ఆమె వాహనాన్ని లక్ష్యంగా చేసుకున్నారు.

ఈ ఘటనపై మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం, ఆందోళన వ్యక్తం చేశారు. 'పోలీసుల కళ్లెదుటే బయటి నుంచి వచ్చిన సంఘవిద్రోహ శక్తులు నా కారుపై దాడి చేశారు. పెద్దపెద్ద రాళ్లు, ఇటుకలు, బురద విసిరారు. ఒకవేళ కారు కిటికీలు తెరిచి






ఉంటే నా తల పగిలిపోయేది. నేను చనిపోయి ఉండేదాన్ని. ఇంతటి దాడిని నేను ఎప్పుడూ ఎదుర్కోలేదు. మమ్మల్ని కాపాడేందుకు పోలీసులు ఏమీ చేయలేదు. వాళ్లు కేవలం బీజేపీకి మాత్రమే రక్షణ కల్పిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు.

మమతా బెనర్జీపై దాడిని పశ్చిమ బెంగాల్ బీజేపీ ఖండించింది. ఈ హింసాకాండతో తమకు ఎలాంటి సంబంధం లేదని పార్టీ అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య స్పష్టం చేశారు. దాడి చేసిన నిందితులపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఉద్రిక్తతలను రెచ్చగొట్టేందుకే మమత అక్కడికి వెళ్లారని భాజపా ఆరోపించింది. ఆమె రాకపై స్థానికులు నిరసన తెలిపారని పేర్కొంది.

కాగా, పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో టీఎంసీ ఘోర పరాజయం తర్వాత మమతా మేనల్లుడు, ఎంపీ అభిషేక్ బెనర్జీపైనా దాడి జరిగింది. నెలల వ్యవధిలోనే టీఎంసీ అధినేత్రిపైనా దాడి జరగడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.

# బారామతిలో మరో విమాన ప్రమాదం!



మహారాష్ట్రలోని బారామతి ఎయిర్‌పోర్టులో ఆదివారం ఒక శిక్షణ విమానం ప్రమాదానికి గురైంది. ఓ ప్రైవేట్ సంస్థకు చెందిన ఓ-రాజుశ విమానం.. పైలట్ల శిక్షణలో భాగంగా టేకాఫ్‌కు ప్రయత్నించింది. ప్రమాదవశాత్తూ అదుపుతప్పి రన్‌వేను దాటి వెళ్లిపోయింది. ఈ ఘటన మధ్యాహ్నం 12:35 గంటల సమయంలో చోటుచేసుకుంది. అయితే, విమానంలో ఉన్న కెప్టెన్ చిరాగ్ శశికాంత్ దోయ్‌ఫోడే, క్యాడెట్ అభిజీత్ జుంద్రే ఎలాంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయటపడ్డారు. ఈ ప్రమాదంలో విమానం స్వల్పంగా దెబ్బతిన్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. శిక్షణలో భాగంగా విమానం టేకాఫ్‌కు ప్రయత్నించి అదుపుతప్పిందని, రన్‌వేను దాటి ముందుకు దూసుకెళ్లిందని పుణె రూరల్ ఎస్పీ సందీప్ సింగ్ గిల్ వెల్లడించారు.

కాగా ఏడు నెలల క్రితం ఇదే ప్రాంతంలో మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్‌పవార్ ప్రయాణిస్తున్న విమానం ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఆప్రమాదంలో అజిత్‌పవార్ సహా ఐదుగురు మృతిచెందారు. ఈతరువాత మే 13న కూడా బారామతి ఎయిర్‌స్ట్రిప్ సమీపంలో మరో శిక్షణ విమానం ప్రమాదానికి గురైంది. ఆ ఘటనలో శిక్షణ పైలట్ సురక్షితంగా బయటపడ్డాడు.

తాజాగా అదే ప్రాంతంలో మరో ప్రమాదం జరిగింది. ఇదిలా ఉండగా.. వరుస ప్రమాదాల నేపథ్యంలో బారామతి విమానాశ్రయాన్ని ఆధునీకరించేందుకు అధికారులు చర్యలుచేపట్టారు. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) టవర్‌ను నిర్మించాలని యోచిస్తున్నారు. అలాగే రన్‌వే విస్తరణ, రాత్రివేళ విమానాల రాకపోకలకు అవసరమైన భద్రతా వ్యవస్థలు, ప్రత్యేక అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

## పదవి కన్నా విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యం..



విద్యార్థులు, యువత భవిష్యత్ కంటే మంత్రి పదవి తనకు ఎక్కువేమీ కాదని కేంద్ర మాజీ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై జరిగిన ఆందోళనల్లో "జెన్ జీ"ని కొందరు తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఒడిశాలోని ఓ యూనివర్సిటీలో నిర్వహించిన సమావేశంలో ఆయన తొలిసారి తన రాజీనామాపై స్పందిస్తూ.. జెన్ జీ అంటే మన పిల్లలే. వారి అభివృద్ధి దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉంది. వారితో నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. గత పదేళ్లలో 20 కోట్ల మంది పిల్లలు జన్మించారు. వారు భారత్‌ను 'విశ్వగురు'గా నిలబెడతారు. వారికంటే మంత్రి పదవి నాకు ముఖ్యమైనది కాదు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి తానే రాజీనామా చేసేందుకు సిద్ధపడ్డానని చెప్పారు.

తనకు వ్యతిరేకంగా బీజేడీ కార్యకర్తలు చేస్తున్న ఆందోళనలకు భయపడేది లేదని ప్రధాన్ అన్నారు. భువనేశ్వర్ విమానాశ్రయం చేరుకున్న సమమంలో "ధర్మేంద్ర ప్రధాన్ గో బ్యాక్" అంటూ నినాదాలు చేశారని.. అయినా తాను మళ్లీ వస్తానని చెప్పారు. తాను రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినని గుర్తుచేశారు. బీజేడీ అధినేత నవీన్ పట్నాయక్ తనను రాష్ట్ర ప్రజల దృష్టిలో అవమానకరంగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. అయితే తాను ఒడిశా ప్రజలకు ఎప్పుడూ తలవంపులు తెచ్చే పని చేయలేదని ప్రధాన్ అన్నారు.

### రోడ్డు ప్రమాదంలో

## ఆరుగురు మృతి

మధ్యప్రదేశ్‌లోని ధార్‌జిల్లాలోఆదివారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బద్నావర్ -ఉజ్జయిన్ రహదారి పంచకవాస వద్ద ప్రమాదవశాత్తూ అదుపుతప్పి లారీ.. కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు హుటాహుటిన వాహనాల వద్దకు చేరుకుని క్షతగాత్రుడిని బయటకుతీశారు. అనంతరం బద్న వార్‌లోని సివిల్ ఆస్పత్రికి బాధితుడిని తరలించారు. సమాచారం అందుకున్న బద్నావర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహాయంతో నుజ్జునుజ్జు అయిన కారు నుంచి అతి కష్టం మీద మృతదేహాలను వెలికి తీశారు. వాటిని బద్నావర్ సివిల్ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. బాధితులంతా గుజరాత్‌లోని వడోదరకు చెందిన వారిగా తెలిపారు. వారంతా ఉజ్జయిన్‌లోని మహాకాళేశ్వర ఆలయాన్నిసందర్శించి తిరిగి వెళ్తుండగా ప్రమాదానికి గురైనట్లు వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేశామని, ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. బాధిత కుటుంబాలకు సమాచారం అందించామని, తదుపరి విచారణ కొనసాగుతోందని పోలీసు అధికారులు పేర్కొన్నారు.

# ఇరాన్‌పై మళ్లీ దాడులకు ఇజ్రాయెల్ సన్నద్ధం?

## - సైన్యంలో అన్ని సెలవులు రద్దు



పశ్చిమాసియాలో మరోసారి యుద్ధజ్వాలలు రేగబోతున్నాయా.. ఇరాన్‌పై మరో దాడి జరగబోతోందా.. అంటే అవుననే అంటున్నాయి అంతర్జాతీయ మీడియా వర్గాలు. అమెరికా-ఇరాన్ మధ్య చర్చలకు ప్రయత్నాలు జరుగుతున్న సమయంలోనే ఇజ్రాయెల్ సైన్యం కీలక నిర్ణయం తీసుకుంది. సైనికులకు మంజూరు చేసిన అన్ని సెలవులను రద్దు చేసింది. దీంతో ఇరాన్‌పై మరోసారి దాడికి ఇజ్రాయెల్ సిద్ధమవుతోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి

ఇజ్రాయెల్‌లో సైనికులను ఉన్న అన్ని సెలవులను ఆ దేశ ఆర్మీ రద్దు చేసినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే సెలవుల్లో ఉన్న వారు వెంటనే తిరిగి సైన్యంలో చేరాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇజ్రాయెల్ మళ్లీ ఇరాన్‌పై కొత్త దాడులు ప్రారంభించనుందా అనే అనుమానం వ్యక్తమవుతోంది. ఇరాన్‌పై మొదటిసారి దాడులు చేపట్టడానికి కొన్ని గంటల ముందు కూడా ఆ దేశం సైనికులకు ఇటువంటి ప్రకటనే చేసింది. దీంతో ఇప్పుడు కూడా పెద్ద స్థాయిలో దాడులు చేపట్టడానికి ఆ దేశ సైన్యం సిద్ధమయ్యే అవకాశం ఉందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అమెరికా సాయం లేకుండా సొంతంగా ఇరాన్‌పై విరుచుకుపడడానికి ఇజ్రాయెల్ సైన్యం సన్నాహాలు కూడా ప్రారంభించినట్లు తెలిపాయి. ఇరాన్‌లోని కీలక నేతలు, ఐఆర్జీసీ అధికారులే లక్ష్యంగా దాడులు చేయడానికి ఇప్పటికే నెతన్యాహు సైనికాధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.

### ట్రంప్ మాట కాదంటున్న నెతన్యాహు..

ఇరాన్‌తో యుద్ధం ముగింపు, గాజాలో దాడుల నిలుపుదల కోసం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 15 పాయింట్ల ప్రణాళికను నెతన్యాహు వ్యతిరేకించారు. గాజా విషయంలో అగ్రరాజ్య ప్రతిపాదనలను అంగీకరించబోమని.. హమాస్ పూర్తిగా ఆయుధాలు విడిచిపెట్టేంతవరకు వెనక్కి తగ్గబోమని ప్రకటించారు

### ప్రతీకారం తీర్చుకుంటాం: ఇరాన్

ఇజ్రాయెల్ మరోసారి తమపై దాడి చేస్తే.. తీవ్ర స్థాయిలో విరుచుకుపడతామని ఇరాన్ శనివారం హెచ్చరించింది. ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌లోని చమురు రిఫైనరీలు, కీలక కార్యాలయాలను లక్ష్యం చేసుకుంటామని పేర్కొంది. వ్యూహాత్మక హర్మూజ్ ప్రాంతం నుంచి సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని అమెరికాకు సూచించింది. ఇరాన్‌పై యుద్ధాన్ని శాశ్వతంగా ముగించాలని.. దాడుల కారణంగా జరిగిన నష్టానికి పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది.

# లష్కరే కమాండర్ అనుమానాస్పద మృతి

పాక్ ఉగ్ర సంస్థ లష్కరే తయ్యిబాకు చెందిన సీనియర్ కమాండర్ ఖారీ సయీద్ అబ్దుల్ అజీజ్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. లష్కరేకు చెందిన ముసుగు సంస్థ జమాత్ ఉద్ దవాలో ఇతడు కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఆ సంస్థ సీనియర్ కమాండర్ అయిన ఖారీ సయీద్ అబ్దుల్ అజీజ్ ఇస్లామాబాద్‌లోని ఖుబా మసీదు వద్ద ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఆ తర్వాత కోలుకోలేదు. మెడికల్ ఎమర్జెన్సీ కారణంగానా.. లేదా విషప్రయోగం కారణంగా మరణించాడా అనేది కచ్చితంగా తెలియరాలేదు.



జమ్మూకశ్మీర్‌లో ప్రవేశించే ఉగ్రవాదులకు సేఫ్ హౌస్‌లు, ఆర్థిక సాయం, తప్పుడు పత్రాలు సమకూర్చడం వంటివి చేస్తుంటాడు. నీలమ్ వ్యాలీ, ముజఫరాబాద్ మీదుగా ఉగ్రవాదులను పంపుతుంటాడు. ఎన్ కౌంటర్లలో మరణించిన ఉగ్రవాదుల కుటుంబాలకు ఆర్థిక సాయం సమకూర్చడం కూడా ఇతడి బాధ్యత.

### 30 మంది లష్కరే సభ్యులు హతం..

ఇటీవల లష్కరేకు చెందిన సభ్యుడు రిజ్వాన్ హనీఫ్ ఓ వీడియో విడుదల చేశాడు. తమ సంస్థకు చెందిన 30 మంది సభ్యులను గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసినట్లు ఆరోపించాడు. వీరంతా గత నాలుగేళ్లలో పాక్, పీవోకేలో మరణించినట్లు పేర్కొన్నాడు. ఇటువంటి హత్యలు జరుగుతున్నట్లు లష్కరే బహిరంగంగా అంగీకరించడం ఇదే తొలిసారి.

# మొజ్తబా బతికే ఉన్నారు..

## వీడియో విడుదల చేసిన ఇరాన్



ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ పరిస్థితి విషమంగా ఉందని ఇజ్రాయెల్ మీడియాలో వస్తున్న వార్తలను ఇరాన్ తిప్పి కొడుతూ సుప్రీం లీడర్ వీడియోను ఇరాన్ ప్రభుత్వ మీడియా సంస్థ విడుల చేసింది. అందులో మొజ్తబా ఆరోగ్యంగా ఉన్నట్లు కనిపించారు. ఎటువంటి గాయాలు కానీ ఇబ్బంది పడుతున్న పరిస్థితులు కానీ కనిపించలేదు. అయితే, ఈ వీడియో ఎప్పుడు తీశారనే విషయాన్ని మాత్రం ఇరాన్ వెల్లడించలేదు.

ఇజ్రాయెల్-అమెరికా దాడుల్లో తీవ్రంగా గాయపడినప్పటి నుంచి మొజ్తబా బహిరంగంగా కనిపించకపోవడంతో అసలు ఆయన బతికే ఉన్నారా.. అనే అనుమానాలు వస్తున్నాయి. వినిపిస్తోంది. దాడుల అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ.. మొజ్తాబా ఖమేనీ గుర్తుపట్టలేని రీతిలో తీవ్రంగా గాయపడ్డారని పేర్కొన్నారు. ఇక ఆయన 90శాతం చనిపోయినట్లేనన్నారు. ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల్లోనూ మొజ్తబా కనిపించలేదు. అంతకు ముందు జరిగిన ఆయన సతీమణి అంత్యక్రియల్లోనూ సుప్రీం లీడర్ కనిపించకపోవడం గమనార్హం. అయితే, భద్రతా కారణాల వల్ల ఆయన హాజరుకావడం లేదని ఇరాన్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

ఈ క్రమంలో మొజ్తబా ఆరోగ్యం తీవ్రంగా క్షణించిందని.. మరికొన్ని రోజుల్లో ఆయన మరణ వార్త విన్నా ఆశ్చర్యపోనక్కరలేదని శుక్రవారం ఇజ్రాయెల్ మీడియా కథనాలు వెల్లడించాయి. ఆ క్రమంలోనే మొజ్తబా వీడియోను ఇరాన్ ప్రభుత్వం విడుదల చేసింది.

# 'మక్కా' ఒప్పందంలోకి ఈజిప్ట్!

నాటో తరహాలోనే మరో కీలక రక్షణ కూటమి రూపుదిద్దుకుంటోంది. పాకిస్థాన్, సౌదీ అరేబియా, టర్కీ ఇప్పటికే 'మక్కా సంయుక్త రక్షణ ఒప్పందం' కుదుర్చుకున్నాయి. తమ ఒప్పందంలో ఈజిప్ట్ కూడా త్వరలో చేరబోతున్నట్టు టర్కీ విదేశాంగ మంత్రి హకాన్ ఫిదాన్ వెల్లడించారు. కొన్ని సాంకేతిక అంశాలను పరిష్కరించిన తర్వాత ఈజిప్ట్ కూడా కూటమిలో చేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డొగాన్, సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్, పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ ఆగస్టు 7న మక్కాలో జరిగిన సమావేశంలో మక్కా సంయుక్త రక్షణ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంలోని ప్రధాన అంశం ఏమిటంటే.. కూటమిలోని ఒక దేశంపై సాయుధ దాడి జరిగితే, అది మిగిలిన సభ్య దేశాలపై జరిగిన దాడిగా పరిగణిస్తారు. ఈ విధానం నాటోలోని సామూహిక రక్షణ సూత్రాన్ని పోలిఉంటుందని టర్కీవిదేశాంగ మంత్రి తెలిపారు. ఈ ఒప్పందంలో ఈజిప్ట్ కూడా చేరితే ఉత్తర ఆఫ్రికా నుంచి గల్ఫ్ ప్రాంతం వరకు మరింత ప్రభావవంతమైన రక్షణ వ్యవస్థ ఏర్పడే అవకాశం ఉంది. సూయెజ్ కాలువ వంటి అత్యంత వ్యూహాత్మక ప్రాంతం ఈజిప్ట్ పరిధిలో ఉంది. దీంతో కూటమిలో ఈజిప్ట్ చేరిక ప్రాంతీయ భద్రతా సమీకరణాలను ప్రభావితం చేయవచ్చు. కాగా, ఈ రక్షణ ఒప్పందం ఇరాన్‌ను లక్ష్యంగా చేసుకుని రూపొందించలేదని టర్కీ స్పష్టం చేసింది. ఏ ఒక్క దేశాన్ని శత్రువుగా పేర్కొనలేదని హకాన్ ఫిదాన్ తెలిపారు. అంతేకాకుండా ఈ కూటమి మరింత విస్తరించే అవకాశం ఉందని..భవిష్యత్తులో మరిన్ని దేశాలు తమతో చేతులు కలుపుతాయని భావిస్తున్నట్లు తెలిపారు. పశ్చిమాసియాలో శాశ్వత శాంతి స్థిరత్వాన్ని తీసుకురావడంలో ఇది కీలక ముందడుగు అని పేర్కొన్నారు.



# సౌదీ చమురు క్షేత్రంపై హౌతీల దాడి

సౌదీ అరేబియాలోని కీలక చమురు క్షేత్రంపై హౌతీ తిరుగుబాటుదారుల దాడి కలకలం రేపింది. సౌదీ అరామ్‌కోకు చెందిన జజాన్ చమురు శుద్ధి కేంద్రంపై డ్రోన్లతో దాడి చేసినట్లు యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు ప్రకటించారు. ఆదివారం తెల్ల వారు జామున ఈ ఘటన చోటు చేసుకుంది.

జజాన్ ప్రాంతంలోని అరామ్‌కో కేంద్రంలో ఆదివారం తెల్లవారుజామున మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదని సౌదీ అధికారులు తెలిపారు. అయితే మంటలు ఎలా చెలరేగాయన్న దానిపై సౌదీ అధికారులు పూర్తి వివరాలను వెల్లడించలేదు.

జజాన్‌లోని అరామ్‌కో చమురు శుద్ధి కేంద్రంపై తామే డ్రోన్ దాడి చేసినట్లు హౌతీలు ప్రకటించారు. సౌదీ అరేబియాపై తమ సైనిక చర్యల్లో భాగంగానే ఈ దాడి చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. తమ గగనతలంలోకి సౌదీ డ్రోన్ల చొరబాటుకు ప్రతిస్పందనగానే ఈ దాడి చేసినట్టు హౌతీ సైనిక ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ యహ్యా సరీ తెలిపారు. కాగా, ఈ ఘటనకు కేవలం రెండు రోజుల ముందే సౌదీ అరేబియా, టర్కీ, పాకిస్థాన్‌లు సంయుక్త రక్షణ ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం ఒక సభ్య దేశంపై జరిగిన సాయుధ దాడిని మిగిలిన సభ్య దేశాలపై దాడిగా పరిగణిస్తారు. ఈ నేపథ్యంలో సౌదీ చమురు కేంద్రంపై హౌతీల తాజా దాడి ఎలాంటి మలుపు తీసుకుంటుందో చూడాలి.

# అమెరికా వైఖరి మారితేనే...!




అమెరికా తన పద్ధతిని మార్చుకోనంత వరకూ హోర్ముజ్ జలసంధి తెరుచుకోబోదని ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ తాజాగా స్పష్టం చేసింది. ఇరాన్ ప్రభుత్వ మీడియా ఈ ప్రకటనను ప్రచురించింది.హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు ఇరాన్ కొత్త షరతులు విధించింది. అమెరికా తన వైఖరిని మార్చుకోవాలని స్పష్టం చేసింది. ఈ వ్యూహాత్మక ప్రాంతం నుంచి అమెరికా సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని తెలిపింది. ఇరాన్‌పై యుద్ధాన్ని శాశ్వతంగా ముగించాలని.. దాడుల కారణంగా జరిగిన నష్టానికి పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది. తమ ఆస్తులపై ఉన్న ఆంక్షలను ఎత్తివేయడంతోపాటు, విదేశాల్లో స్తంభింపజేసిన నిధులను బేషరతుగా విడుదల చేయాలని కోరింది. ఇరాన్ నౌకాశ్రయాలపై విధించిన దిగ్బంధనాన్ని ఎత్తివేయాలని పేర్కొంది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ మహ్మద్ బాగెర్ జోల్ఘాదర్ వెల్లడించారు.

గత జూన్‌లో తాత్కాలిక ఒప్పందంలో హర్మూజ్ జలసంధి విషయంలో కొన్ని అంశాలపై అంగీకారం కుదిరిన సంగతి తెలిసిందే. ఆంక్షల సడలింపు, స్తంభించిన ఆస్తుల విడుదల వంటి అంశాలను తుది ఒప్పందంలో చేర్చాలనినిర్ణయించారు.అయితే ఇప్పుడు ఇరాన్ వైఖరి మారింది. జలసంధిని తెరవాలంటే ఆంక్షల ఎత్తివేత, స్తంభించిన నిధులను వెంటనే విడుదలచేయాలని కోరుతోంది.అమెరికా మాత్రం జలసంధిపై ముందుగా ఒప్పందం కుదరాలని భావిస్తోంది. ఆ తర్వాతే దిగ్బంధనాన్ని ముగించే అంశాన్ని పరిశీలించాలని చూస్తోంది. ఈ నేపథ్యంలో ఇరాన్ తాజా డిమాండ్లపై అమెరికా ఇంకా స్పందించలేదు. ఒమన్‌తో తాము జరుపుతున్న చర్చలు కేవలం నౌకల రాకపోకల సాంకేతిక మార్గాల కోసమేనని.. అమెరికా తమ షరతులు అంగీకరించే వరకు జలసంధి తెరిచే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది.

# వరుస సిక్సర్లతో గెలిపించిన సిరాజ్

## - శ్రీలంకతో వార్మప్ మ్యాచ్‌లో భారత్ విజయం



శ్రీలంక క్రికెట్ ఎలెవెన్‌తో జరిగిన మూడు రోజుల వార్మప్ మ్యాచ్‌లో టీమిండియా 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. మ్యాచ్ చివరిరోజు ఆదివారం శ్రీలంక విధించిన 207 పరుగుల లక్ష్యాన్ని భారత్ 44.3 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

ఓవర్‌నైట్ స్కోరు 357/6 వద్ద భారత్ తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేయగా, మూడోరోజు లంక జట్టు రెండో ఇన్నింగ్సును 200/6 వద్ద డిక్లేర్ చేసి భారత్‌కు 207 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ టార్గెట్‌ను టీమిండియా 44.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఆట ఆఖరి ఓవర్లో భారత్ విజయానికి 16 పరుగులు అవసరంగా కాగా.. సిరాజ్ (32 నాటౌట్, 15 బంతుల్లో) వరుసగా మూడు సిక్సర్లు బాది జట్టుకు విజయాన్ని అందించాడు. తొలి ఇన్నింగ్స్ లో దకొటైన యశస్వి జైస్వాల్ (61 రిటైర్డ్ హర్ట్; 46 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులు) ఈ సారి అర్ధ శతకంతో మెరిశాడు. టీమ్ ఇండియాకు ఊరటనిచ్చే విషయం ఏంటంటే.. చేతి వేలికి గాయం కారణంగా తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగుకు దిగని కెప్టెన్ శుభ్‌మన్ గిల్.. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేశాడు. క్రీజులో సౌకర్యవంతంగా కనిపించిన గిల్ (44, 54 బంతుల్లో 7 ఫోర్లు) చక్కటి షాట్లు ఆడాడు. రిషబ్ పంత్ (28), రవీంద్ర జడేజా (22 రిటైర్డ్ హర్ట్), ధ్రువ్ జురెల్ (17) పరుగులు చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక ఎలెవన్ 363/8 చేయగా, టీన్‌ఇండియా 357/6 వద్ద డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే.

శ్రీలంక ఎలెవెన్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో నిషాన్ మధుష్క (63 రిటైర్డ్ హర్ట్) అర్ధ సెంచరీతో రాణించగా... అంజలి బండార (35), నిపున్ ధనంజయ (46) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. భారత బౌలర్లలో గుర్నూర్ బ్రార్, రవీంద్ర జడేజా తలో 2 వికెట్లు తీయగా.. సిరాజ్, ప్రసిద్ధ కృష్ణ చెరో వికెట్ దక్కించుకున్నారు.

కాగా, ఈ మ్యాచ్ తర్వాత భారత జట్టు శ్రీలంకతో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లోని తొలి టెస్ట్ మ్యాచ్ గాలే వేదికగా ఆగస్ట్ 15 నుంచి మొదలుకానుంది. రెండో టెస్ట్ కొలంబో వేదికగా ఆగస్ట్ 23న ప్రారంభం కానుంది.



# అదరగొట్టిన అస్మిత

### కొరియా మాస్టర్స్ 300 టైటిల్ కైవసం

కొరియా మాస్టర్స్ 300 టోర్నీలో భారత యువ షట్లర్ అస్మిత చాలిహా అద్భుత ప్రదర్శన చేసింది. అస్సాంకు చెందిన 26 ఏళ్ల యువ షట్లర్ అస్మిత తన కెరీర్‌లో తొలిసారి బీడబ్ల్యూఎఫ్ టూర్ టైటిల్‌ను సాధించింది. ఆదివారం ఆసన్ వేదికగా జరిగిన ఈ టోర్నీ మహిళల సింగిల్స్ ఫైనల్‌లో 14-21, 21-14, 21-14 తేడాతో చైనా క్రీడాకారిణి, 35వ ర్యాంకర్ హాన్‌ను చిత్తుగా ఓడించింది. తొలి గేమ్‌ను కోల్పోయినప్పటికీ.. మిగతా రెండు గేముల్లో అదరగొట్టి అస్మిత అద్భుతం చేసింది. కేవలం గంటలోపే విజయం సాధించి.. టైటిల్‌ను తన ఖాతాలో వేసుకుంది.

అంతకు ముందు సెమీ ఫైనల్‌లో భారత్‌కే చెందిన రక్షిత రామ్‌రాజ్‌ను ఓడించి అస్మిత ఫైనల్లో ప్రవేశించింది. శనివారం హోరాహోరీగా జరిగిన సెమీఫైనల్లో అస్మిత 21-13, 16-21, 21-13తో రక్షితపై గెలిచింది. తద్వారా తొలిసారి బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (బీడబ్ల్యూఎఫ్) టూర్ సింగిల్స్ ఫైనల్‌కు చేరింది. బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 300 లేదా అంతకంటే ఎక్కువ సింగిల్స్ టైటిల్ గెలుచుకున్న ఐదవ భారతీయ మహిళగా అస్మిత నిలిచింది. ప్రపంచ 50వ ర్యాంకర్‌గా ఉన్న అస్మిత గౌహతిలోని నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో పార్క్ టే-సాంగ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతోంది.

## అండర్ 20 వరల్డ్ ఛాంపియన్‌షిప్...

# మెరిసిన భారత అథ్లెట్లు

**- హై జంప్‌లో బసంత్‌కు రజతం, లాంగ్ జంప్‌లో షానవాజ్‌కు కాంస్యం**

అండర్ 20 వరల్డ్ అథ్లెటిక్స్‌లో భారత యువ అథ్లెట్లు చరిత్ర సృష్టించారు. తాజాగా హై జంప్, లాంగ్ జంప్ పోటీల్లో తొలిసారి పతకాలు సాధించి శభాష్ అనిపించారు. అంతకుముందు జావెలిన్ త్రో ఈవెంట్లో ఆశిశ్ యాదవ్ రజతం నెగ్గిన సంగతి తెలిసిందే. ఇప్పుడు హై జంప్ లో బసంత్.. లాంగ్ జంప్‌లో షానవాజ్ ఖాన్ పతకాలను సాధించారు.

**ఒకటే దూరం.. అయినా**

హై జంప్‌లో స్వర్ణం సాధించిన ఆయానితోపాటే బసంత్ కూడా 2.21 మీటర్లు జంప్ చేశాడు. కానీ, ఆయాచి మొదటి ప్రయత్నంలోనే 2.21 మీటర్లు జంప్ చేసి గోల్డ్ మెడల్‌ను కైవసం చేసుకున్నాడు. బసంత్ రెండు ప్రయత్నాలు తీసుకున్నాడు. దీంతో రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. బ్రిటన్ కు చెందిన ఓటిస్ పోలే కూడా 2.21 మీటర్లు జంప్ చేసినా మూడో ప్రయత్నం కావడంతో కాంస్యంతో సరిపెట్టుకున్నాడు. తొలిసారి జంప్ చేసినప్పుడు బసంత్ 2.06 మీటర్లను క్లియర్ చేశాడు. ఆ తర్వాత 2.12 మీ జంప్ చేసి అదరగొట్టాడు. మూడో ప్రయత్నంలో 2.21 మీ. జంప్ చేసి సత్తా చాటాడు. ఆ తర్వాత 2.24 మీ. ప్రయత్నించినా సాధ్యపడలేదు. దీంతో రజతం సొంతమైంది. రాజస్థాన్‌కు చెందిన బసంత్ హైజంప్ లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. ఇదే ఏడాది జరిగిన ఆసియా అండర్ 20 అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లోనూ 2.20 మీ. జంప్ చేసి స్వర్ణం నెగ్గాడు.

లాంగ్ జంప్ లో కొత్త స్టార్ వెలుగులోకి వచ్చాడు. షానవాజ్ ఖాన్ 7.84 మీ. దూకి కాంస్య పతకం సాధించాడు. అండర్ 20 ఛాంపియన్‌షిప్ లాంగ్ జంప్ భారత్‌కు ఇదే తొలి పతకం కావడం గమనార్హం. ఇటలీకి చెందిన లియోనార్డో ఇంజోలి 7.97 మీటర్లు, ఆస్ట్రేలియా అథ్లెట్ మాసన్ మక్రోడెర్ 7.96 మీటర్ల దూకి స్వర్ణ, రజత పతకాలను సొంతం చేసుకున్నారు.



బసంత్



షానవాజ్

# కేంద్రం అనుమతిస్తేనే..

## - బంగ్లా టూర్‌పై బీసీసీఐ వర్గాల స్పష్టీకరణ

కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తేనే భారత క్రికెట్ జట్టు బంగ్లాదేశ్ పర్యటన జరుగుతుందని బీసీసీఐ చెబుతోంది. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరాలని నిర్ణయించినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత పరిస్థితుల్లో బోర్డు సొంతంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, త్వరలోనే కేంద్రాన్ని సంప్రదించనున్నట్లు బీసీసీఐ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. అయితే తమ దేశానికి రావాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) ఇప్పటికే బీసీసీఐకి లేఖ రాసిన సంగతి తెలిసిందే. రెండు దేశాల క్రికెట్ బోర్డుల మధ్య నిరంతరం సంప్రదింపులు జరుగుతున్నాయని బీసీసీఐ అధికారి తెలిపారు. త్వరలోనే పర్యటనపై మరింత స్పష్టత వస్తుందని పేర్కొన్నారు.

ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 15 వరకు భారత్‌తో పరిమిత ఓవర్ల సిరీస్‌కు బంగ్లాదేశ్ షెడ్యూల్‌ను కేటాయించింది. ఇందులో మూడు వన్డేలు, మూడు టీ20లు ఉన్నాయి. సెప్టెంబర్ 1, 3, 6 తేదీల్లో వన్డేలు.. సెప్టెంబర్ 9, 12, 13 తేదీల్లో టీ20లు జరగాల్సి ఉంది. ఆగస్టు 28న భారత జట్టు బంగ్లాదేశ్‌కు చేరుకోవాల్సి ఉంది. అయితే కేంద్ర ప్రభుత్వ అనుమతిపైనే పర్యటన ఆధారపడి ఉన్నట్లు సమాచారం.

**గతంలోనూ వాయిదా..**

భారత జట్టు 2025 ఆగస్టులో బంగ్లాదేశ్‌లో మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడాల్సి ఉంది. అయితే అంతర్జాతీయ క్రికెట్ కట్టుబాట్లు, షెడ్యూల్ సౌలభ్యం కారణంగా ఆ పర్యటనను 2026 సెప్టెంబర్‌కు వాయిదా వేశారు. తరువాత బంగ్లా ఆటగాడు ముస్తాఫిజుర్ రహ్మాన్ ఉదంతంతో రెండు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలు దారుణంగా దెబ్బతిన్నాయి. దీంతో ఇప్పుడు ఈ సిరీస్ ఇరు దేశాల క్రికెట్ సంబంధాలకు కీలకంగా మారింది. బంగ్లా-భారత్ మధ్య సిరీస్ నిర్వహించాలని బీసీబీ పట్టుదలగా ఉంది. ఇరు బోర్డుల మధ్య సంప్రదింపులు కొనసాగుతున్న నేపథ్యంలో కేంద్రం నుంచి వచ్చే నిర్ణయంపైనే సిరీస్ భవితవ్యం ఆధారపడి ఉంది. ఈ పర్యటన జరిగితే గత కొంతకాలంగా దెబ్బతిన్న భారత్-బంగ్లాదేశ్ క్రికెట్ సంబంధాలను సాధారణ స్థితికి తీసుకురావడానికి ఉపయోగపడుతుందని బీసీబీ ఆశిస్తోంది.

చైతన్య రథం
సినిమా
సోమవారం 10 ఆగస్టు 2026 X

# 'టాక్సిక్' నాకు ఎంతో ప్రత్యేకం..



టాక్సిక్ తనకు ఎంతో ప్రత్యేకమైన సినిమా అని రాక్‌స్టార్ యశ్ అన్నారు. నేను ఒక కార్మికుడిలా పనిచేస్తాను.. నా బెస్ట్ ఇవ్వడానికి ఎప్పుడూ ప్రయత్నిస్తాను.. 'టాక్సిక్' కోసం కూడా అదే చేశాను.. ఈ సినిమా కచ్చితంగా మైండ్ బ్లోయింగ్‌గా ఉంటుంది.. ఇది నా సినిమా కాదు.. ఇండియన్ సినిమా అని యశ్ అన్నారు. ఆయన హీరోగా నటించిన ప్రతిష్టాత్మక చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్–అప్స్'. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె. నారాయణ నిర్మిస్తున్నారు. నయనతార, కియారా అద్వానీ, హుమా ఖురేషీ, తారా సుతారియా, తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్‌ను బెంగళూరులో గ్రాండ్‌గా విడుదల చేశారు.

ఈ సందర్భంగా యశ్ మాట్లాడుతూ ఇండియన్ సినిమాను గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌పై నిలబెట్టాలనే సంకల్పంతో ఈ సినిమా చేశామన్నారు. కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఏకకాలంలో ఈ సినిమాను చిత్రీకరించాం. ప్రతి ఒక్కరూ ఎంతో ప్యాషన్‌తో పనిచేశారు. దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ ఈ సినిమా కోసం ఎన్నో త్యాగాలు చేశారు. ఎంతో అంకితభావంతో పని చేశారు. 'టాక్సిక్' కచ్చితంగా గుర్తుండిపోయే సినిమా అవుతుంది. గీతూ విషయంలో ప్రతి ఒక్కరూ చాలా గర్వపడతారు. ఇలాంటి సినిమా చేయడం మామూలు విషయం కాదు. ఆ విషయంలో నిర్మాత వెంకట్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పాలి. దాదాపు 200 రోజుల పాటు రెండు భాషల్లో ఈ సినిమాను షూట్ చేశాం. ఇందులో పనిచేసిన స్టార్స్ అందరూ తమ సమయాన్ని ఈ సినిమా కోసం అంకితం చేశారు. ఈ సినిమాను ఎంత భారీ స్థాయిలో నిర్మించారో ట్రైలర్‌లోనే కనిపిస్తుంది. నా కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి చేసిన సినిమా ఇది. ఇందులో రెండు, మూడు విభిన్నమైన లుక్స్‌లో కనిపిస్తాను. ఆ లుక్స్ కోసం చాలా సమయం అవసరమైందన్నారు.

కథానాయికల గురించి మాట్లాడుతూ 'నయనతార చాలా గ్రేస్‌ఫుల్‌గా ఈ సినిమాలో నటించారు. ఆమె లేడీ సూపర్‌స్టార్. ఎంత బిజీగా ఉంటారో మనందరికీ తెలుసు. అయినప్పటికీ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడి పనిచేశారు. కియారా అద్వానీపైనా ప్రశంసలు కురిపించారు. ఆమెను తబాహి (ప్రళయం) అని అభివర్ణించారు. కియారా ఈ సినిమాను చాలా బాగా అర్థం చేసుకుని పనిచేశారు. ఆమె పాత్రను ప్రేక్షకులు కచ్చితంగా అభినందిస్తారని నమ్ముతున్నా. ఇంకా ఈ సినిమాలో చాలా మంది హీరోయిన్స్ ఉన్నారు. అందరి పాత్రలకు సమానమైన ప్రాధాన్యత ఉంటుంది. తారా, హుమా కూడా చాలా అద్భుతంగా నటించారు.

యశ్ ప్రధానపాత్రలో గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# నీ వల్ల కాదన్నారు.. చేసి చూపించా!

'టాక్సిక్ ప్రారంభించినప్పుడు చాలా మంది 'నీ వల్ల కాదు' అన్నారని.. అలాంటివాళ్లకు చిత్రం పూర్తి చేసి తన సత్తా చూపించానని దర్శకురాలు గీతూ మోహన్ దాస్ ఎమోషనల్ అయ్యారు.



ఆమె దర్శకత్వంలో యశ్ హీరోగా తెరకెక్కిన 'టాక్సిక్' ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా తాజాగా ట్రైలర్‌ను విడుదల కార్యక్రమంలో దర్శకురాలు మాట్లాడుతూ.. ఈ సినిమా మొదలు పెట్టినప్పుడు చాలా మంది తనను ఎన్నో మాటలు అన్నారని గుర్తుచేసుకున్నారు. తనపై నమ్మకం ఉంచి.. ఈ సినిమాను అంగీకరించినందుకు యశ్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. నిర్మాత కేవీఎన్ నాపై పెట్టిన నమ్మకం వల్లే ఈ సినిమా సాధ్యమైంది. మా కోసం ఎక్కడా రాజీ పడకుండా అన్నీ సమకూర్చారు. ఈ జర్నీని నేను జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనన్నారు

# రౌద్రానికి మించి..!

సూపర్‌స్టార్ మహేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయన తాజా చిత్రం 'వారణాసి' ఫస్ట్‌లుక్‌ను దర్శక ధీరుడు రాజమౌళి విడుదల చేశారు. రుద్రని పరిచయం చేస్తూ రాజమౌళి పోస్ట్ పెట్టారు. 'రౌద్రం ఒక్కటే అతడి స్వభావం కాదు' అనే క్యాప్షన్ పెట్టారు. 'రుద్ర' అనగానే మనకు తీవ్రమైన కోపం, మాస్ యాక్షన్ లేదా భీకరమైన రూపం గుర్తుకొస్తుంది. కానీ రాజమౌళి ఈ ఫొటోలతో.. ఈ పాత్రలో కేవలం కోపం కాకుండా ప్రశాంతత, లోతైన ఆలోచనలతో మరిన్ని భిన్నమైన షేడ్స్ కూడా ఉంటాయని స్పష్టం చేస్తున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా క్లాస్, హ్యాండ్సమ్ లుక్స్‌లో కనిపించే మహేష్ బాబు ఈ ఫొటోల్లో ఒత్తయిన పొడవాటి జుట్టు, గడ్డం మీసాలతో పూర్తి మాస్, రగ్గడ్ అడ్వెంచరర్ లుక్ లో కనిపిస్తున్నారు.



ఇప్పటివరకు 'వారణాసి'కి సంబంధించిన ప్రచార చిత్రాలు, వీడియోల్లో మహేష్‌బాబు లుక్ చాలా పవర్‌ఫుల్‌గా కనిపించింది. ఆయన బాడీ లాంగ్వేజ్, యాక్షన్ షేడ్స్, ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్స్ అభిమానుల్లో భారీ అంచనాలను పెంచాయి. అయితే 'రౌద్రం ఒక్కటే అతడి స్వభావం కాదు' అంటూ రాజమౌళి చెప్పడంతో.. రుద్ర పాత్రలో యాక్షన్‌కు మించి మరో బలమైన భావోద్వేగ కోణం ఉండొచ్చనే చర్చ మొదలైంది. దీనితో 'రుద్ర' పాత్ర ఎలా ఉండబోతోందన్నది ఇప్పుడు ఇండియన్ సినిమా ప్రేక్షకుల్లో ఆసక్తికర అంశంగా మారింది.

ఇక ఈ చిత్రంలో రుద్ర, శ్రీరాముడిగా మహేష్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ప్రపంచంతో పాటు కాలాల్ని చుట్టేసే సాహసికుడి కథగా ఇది ముస్తాబవుతున్నట్లు తెలిసింది. 'వారణాసి'లో మహేశ్ బాబుతో పాటు ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. భారీ బడ్జెట్‌తో అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్ నాటికి షూటింగ్‌ను పూర్తి చేసి, అనంతరం ప్రమోషన్ కార్యక్రమాలను ప్రారంభించేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది. ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 7న విడుదల కానుంది.

ఇలాఉంటే మహేష్‌కు చిత్రనిర్మాణ సంస్థ దుర్గా ఆర్ట్స్ శుభాకాంక్షలు తెలిపింది. "మహేష్ బాబుకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు ఎక్కడికి వెళ్లినా అక్కడ పంచే ప్రేమ, నింపే అపరిమితమైన శక్తి, అభిమానులకు మీరిచ్చే ఉత్సాహం.. అన్ని గొప్ప విషయాలే. వారణాసి అద్భుతాలకు స్వాగతం" అంటూ పోస్ట్ పెట్టింది.

### మహేష్ పోస్ట్ వైరల్..

మహేష్ కూడా వారణాసి గురించి పోస్ట్ చేశారు. 'రుద్ర ప్రపంచం నుంచి మరికొంత' అంటూ స్టైలిష్ ఫోటోలను షేర్ చేశారు. ఆయన పోస్ట్ ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి పెంచింది.

# 'డిసి'..విజయ్ వద్దనుకున్నాడా?



ఒక హీరో వద్దనుకున్న కథతో మరో హీరో సినిమా చేసి సూపర్‌హిట్ కొట్టడం ఎప్పటినుంచో ఉన్న విషయమే. తాజాగా దర్శకుడు లోకేష్ కనగరాజ్ కథానాయకుడిగా నటించిన 'డిసి' చిత్రం కూడా ఈ జాబితాలో చేరినట్లు టాలీవుడ్‌లో ప్రచారం సాగుతోంది. ఈ యాక్షన్ థ్రిల్లర్ కథను దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ ముందుగా టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండకు వినిపించారని, కానీ కొన్ని కారణాల వల్ల విజయ్ ఈ ప్రాజెక్ట్‌ను చేయలేకపోయారని, ఆ తర్వాతే ఇది లోకేష్ కనగరాజ్ వద్దకు చేరిందని వార్తలు వస్తున్నాయి.

లోకేష్ కనగరాజ్ హీరోగా అరంగేట్రం చేసిన రీసెంట్ యాక్షన్ థ్రిల్లర్ డిసి. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో వామిక గబ్బీ కథానాయికగా తెరకెక్కిన ఈ చిత్రం ఇటీవలే థియేటర్లలోకి వచ్చి హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ విజయం తర్వాత.. విజయ్ దేవరకొండకు సంబంధించిన ఓ పాత ఇంటర్వ్యూ క్లిప్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ తనకు ఒక కథ వినిపించారని వెల్లడించాడు. కథ బాగా నచ్చినప్పటికీ, అప్పటికే తాను చేస్తున్న సినిమాల శైలిలోనే ఆ కథ కూడా అనిపించడంతో ఆ ప్రాజెక్ట్‌ను చేయలేకపోయానని స్పష్టం చేశాడు. ఇప్పుడు 'డిసి' సినిమా విడుదలైన తర్వాత, అరుణ్ మాథేశ్వరన్ ముందుగా విజయ్ దేవరకొండ కోసమే ఈ కథను సిద్ధం చేశారా.. విజయ్ వద్దనుకున్న పాత్రలోనే లోకేష్ కనగరాజ్ నటించారా.. అనే చర్చ ఊపందుకుంది. అయితే దీనిపై విజయ్ కానీ, దర్శకుడు అరుణ్ కానీ ఎలాంటి అధికారిక ప్రకటన ఇవ్వలేదు.

## చెక్ బౌన్స్ కేసులో శరత్‌కుమార్‌కు సమన్లు



తమిళ నటుడు, బీజేపీ నేత శరత్ కుమార్‌కు చెక్ బౌన్స్ కేసులో సైదాపేట కోర్టు సమన్లు జారీ చేసింది. రూ. 2కోట్లకు సంబంధించిన చెక్ చెల్లకపోవడంతో ఈ కేసు నమోదైనట్లు తెలుస్తోంది.

శ్రీకృష్ణ అనే వ్యక్తి దాఖలు చేసిన ఫిర్యాదు ప్రకారం.. శరత్‌కుమార్ రూ. 2 కోట్లు తీసుకున్న సమయంలో తనకు చెక్ ఇచ్చారని ఆరోపించారు. ఆ చెక్‌ను బ్యాంకులో జమ చేయగా, ఖాతాలో సరిపడా నగదు లేకపోవడంతో చెక్ బౌన్స్ అయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై శ్రీకృష్ణ సైదాపేట కోర్టును ఆశ్రయించడంతో కేసును విచారించిన న్యాయస్థానం శరత్‌కుమార్‌కు సమన్లు జారీ చేసింది. తదుపరి విచారణ కోసం సెప్టెంబరు 10న కోర్టుకు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించింది. ఈ కేసులో శరత్‌కుమార్ కోర్టుకు హాజరై తన వాదనను వినిపించాల్సి ఉంది. కేసు తదుపరి విచారణ సెప్టెంబరు 10న జరగనుంది.

## లాల్ దర్వాజా అమ్మవారికి విజయ్ పూజలు

హైదరాబాద్ పాతబస్తీలోని లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారిని సినీ నటులు విజయ్ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా దర్శించుకున్నారు. బోనాల జాతర సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విజయ్ మాట్లాడుతూ.. ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. "సందీప్ రెడ్డి ప్రొడక్షన్ హౌస్ 'భద్రకాళి' పేరు మీద పూజలు చేయించాం. మొదటిసారి ఇక్కడికి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నా. మీ అందరి కోర్కెలు తీరాలని మొక్కుకున్నా" అని విజయ్ తెలిపారు.

## విశాఖ ఎంతో ఇష్టమైన నగరం..

విశాఖపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఇనార్బిట్ మాల్'లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ఏషియన్ సినిమాస్ సంయుక్తంగా నిర్మించిన ఏఏఏ సినిమాస్' మల్టీప్లెక్స్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన అల్లు అర్జున్ ఈ మల్టీప్లెక్స్‌ని ప్రారంభించారు.





అనంతరం అల్లు అర్జున్ మాట్లాడుతూ.. విశాఖపట్నం అంటే తనకు ఎంతో ఇష్టమైన నగరమని, ఇది దుబాయ్ వంటి అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు. ముంబైలో జరుగుతున్న షూటింగ్ నుంచి కేవలం ఒక రోజు విరామం తీసుకుని వైజాగ్ ప్రజలను, అభిమానులను కలవడానికి వచ్చానని ఆయన తెలిపారు. ఎయిర్ పోర్ట్ నుంచి ఈవెంట్ స్థలం వరకు తనని అత్యంత జాగ్రత్తగా తీసుకొచ్చిన పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. అలాగే నగర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా విశాఖపట్నం సమీపంలో నూతన అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం కావడం సంతోషకరమన్నారు. తనకెంతో ఇష్టమైన విశాఖ నగరం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.